

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

ప్రచారంలో దూసుకుపోతున్న ఎర్రబెల్లి

- రోజురోజుకు పెరుగుతున్న ప్రజల మద్దతు
- ఊరూరా..వాడవాడలా..తరలివస్తున్న మహిళలు,వృద్ధులు,యువకులు




నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రాష్ట్ర రాజకీయాల్లో ఓటమి ఎరుగని నేత, ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఏకచత్రాది .పత్యంగా పరిపాలిస్తున్న పాలకుర్తి టిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచార నిమిత్తం పర్యటిస్తున్నారు. మొదటగా మండలంలోని గుడిబండ తండా, నాంచారి మడూర్, వెల్లికట్టే గ్రామాలలో మాట్లాడుతూ తాను చేసిన అభివద్ధిని చూసి ఓటు వేయాలని, గత ఎన్నికల్లో కంటే ఈసారి మెజారిటీ ఎక్కువగా ఇవ్వాలని కోరారు. గతంలో గుడిబండ తండా ఎలా ఉండేదో మనకి తెలుసు. అదే విధంగా కేసీఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన తర్వాత మన నిధులు మనం వాడుకొని ఎంత అభివద్ధి చెందామో చూడాలని అన్నారు. తొర్రూరులో మనం జరుపుకున్న కేసీఆర్ సభను చాలా బాగా విజయవంతం చేసుకున్నాం.. ఆ సభలో మన నియోజకవర్గానికి పదివేల ఇండ్లు మంజూరు చేస్తానని మన ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే బాధ్యత నాది... బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే 24 గంటలు ఉచిత విద్యుత్, రైతులకు పెట్టుబడి ఇచ్చిన ఘనత మన కెసిఆర్‌ది. అన్ని వర్గాలకు న్యాయం చేసేలా రైతుబంధు దళిత బంధు, బీసీ బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కంటి వెలుగు, రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇలా చెప్పుకుంటూ పోతే గతంలో గాని, ఇతర రాష్ట్రాల్లో గాని అసలే లేనటువంటి పథకాలు చాలా ఇచ్చుకున్నాం అని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయిన ఎర్రబెల్లి...

కష్టకాలంలో మీ వెంట ఉన్న దయన్నను కాపాడతారా..? లేదంటే ఈ రోజు అమెరికా నుండి

మిగతా 2లో...



వర్ధన్నపేటలో... భారీ మెజార్టీ దక్కేనా..?

- 'హ్యాట్రిక్' కోసం 'అరూరి'... కంగారులో కాంగ్రెస్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. తొలిసారి 2014లో పోటీ చేసిన అరూరి రమేష్‌కు 86 వేల 349 ఓట్ల భారీ మెజార్టీ లభించగా, 2018లో రెండోసారి పోటీ చేసి 99 వేల 240 ఓట్ల భారీ ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించాలని తహతహలాడుతున్నారు. ఇదిలావుండగా కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా పుంజుకుంది. 'అరూరి'ని ఢీకొనే స్థాయిలో వుందా ? లేదా ? అనే విషయంలో సంశయాలున్నాయి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో బలహీనంగా వుండడం సమస్యాత్మకంగా మారింది. ఇదిలావుంటే ఉద్యోగ విరమణ తీసుకున్న ఐపిఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. పార్టీలో జోష్ నింపి విజయం సాధించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. పార్టీలో సమన్వయం లేకపోవడం, నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా పనిచేసిన నమిండ్ల శ్రీనివాస్ నేటికీ ప్రచారంలో పాల్గొనకపోవడం పార్టీకి ఇబ్బందికరంగా మారింది. కాంగ్రెస్ నేతల్లో ఐక్యత లోపించడంతో కాంగ్రెస్ అభ్యర్థికి తీవ్ర సమస్యగా పరిణమించింది. ఈ ఇబ్బందులను అధిగమించి పోల్ మేనేజ్‌మెంట్ చేస్తేనే విజయం సాధ్యం లేదంటే, 'అరూరి' మరోమారు భారీ మెజార్టీ ఖాయమని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలహీనంగా వుంది. వర్ధన్నపేట నియోజకవర్గంలో 16 సార్లు ఎన్నికలు జరగ్గా, కాంగ్రెస్ పార్టీ మూడుసార్లు మాత్రమే విజయం సాధించింది. టిడిపి 3 సార్లు, బిజెపి 2 సార్లు, టిఆర్ఎస్ 2 సార్లు, పిడిఎఫ్ 2 సార్లు విజయం సాధించగా, ఇండిపెండెంట్లు 2 సార్లు విజయం సాధించారు. జనతా పార్టీ 1 సారి విజయం సాధించింది. 2009లో వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వ్ చేశాక, అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొండేటి శ్రీధర్ పోటీ చేసి తన సమీప టిఆర్ఎస్ ప్రత్యర్థి జి. విజయరామారావుపై 6 వేల మెజార్టీతో విజయం సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్

మిగతా 2లో...



కాంగ్రెస్‌ను గెలిపించి సోనియాగాంధీకి బహుమతిగా ఇవ్వాలి

- కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను గెలిపించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ బహుమతిగా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలో, ఆరెపల్లి గామాల్లో శనివారం రాత్రి ఆయన నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి గుడిసెవాసులు బీసీ కాలనీలో మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీ విధివిధానాలు నచ్చక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

మిగతా 2లో...

గిరిజన, గిరిజనేతరులు అనే భేదమే లేదు : ఎమ్మెల్యే సీతక్క





నవతెలంగాణ-గోవిందరావుపేట

గిరిజన గిరిజనేతరులు అనే భేదమే లేదని ఇద్దరు రెండు కళ్ళ లాంటి వారిని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శనివారం మండలంలోని మొట్లగూడెం, ప్రాజెక్ట్ నగర్, తప్పమంచ, ముత్తాపూర్, పస్రా గ్రామాల్లో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ అధ్యక్షతన క్లస్టర్ ఇంఛార్జిలు పన్నాల ఎల్లారెడ్డి, పులుగుజ్జు వెంకన్న, అకుగుబెల్లి కన్నయ్య, కుర్సం కన్నయ్య, సనప సమ్మయ్య, గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించగా అట్టి ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు నియోజక వర్గ ఎమ్మేల్యే దనసరి సీతక్క విచ్చేసి సాగు చేసుకుంటున్న అన్ని వర్గాల ప్రజలకు పట్టాలు అందిస్తామని, రైతులకు ఎకరానికి ప్రతి ఏటా 15000/- రూపాయలు, రైతు కూలీలకు 12000/- రూపాయలు అందిస్తామని, రైతులకు క్వింటాకు 500/- రూపాయల బోనస్ అందిస్తామన్నా రు. ఈసందర్భంగా మాట్లాడుతూ పస్రా గ్రామంలోని ప్రజలందరూ నా వాళ్ళే అని, అన్ని వర్గాల ప్రజలకు పట్టాలు అందించేలా కషి చేస్తా అని, సాగు చేసుకునే వారికి ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామన్నారు. అలాగే మండలంలో ప్రధాన సమస్య పోడు భూముల సమస్య అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో

మిగతా 2లో...

అనుదినం... జనస్వరం
2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదివారం నవంబర్ 19, 2023 www.navatelangana.com

గిరిజన, గిరిజనేతరులు అనే భేదమే లేదు

మొదటి పేజీ తరువాయి...

ఉన్నప్పుడు అటవీ హక్కుల చట్టం తెచ్చి అందరికీ పట్టాలు అందించారని, బీఆర్ఎస్ పార్టీ మాత్రం అటవీ అధికారులను ఉసిగొల్పి మన భూములను లాక్కునే ప్రయత్నం చేశారని, పోడు భూముల తరుపున నేను అసెంబ్లీలో కూడా నా గళం వినిపించానన్నారు. పోడు భూముల రైతులందరికీ పట్టాలు అందించేలా కషి చేస్తానని, నేను ఎవరి భూములు గుంజుకున్న చరిత్ర లేదని, అందరి భూముల్ని నేను కాపాడుతానన్నారు. అర్హులైన అందరికీ పట్టా బుక్కులు అందించే బాధ్యత నాది అని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాగానే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్లస్థలాలు అందించి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ కూడా చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే అన్ని కులాలు, వర్గాలు సమానమేనని, ఏ ఒక్క వర్గానికి మద్దతు ఇచ్చే వ్యక్తిని కానని, సాగు చేసుకునే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామన్నారు. పోడు భూములకు కూడా పట్టాలు అందిస్తామన్నారు. కెసిఆర్ ధరణి పోర్టల్ తీసుకువచ్చి ప్రభుత్వ భూముల్ని దోచుకున్నారన్నారు. కల్వకుంట్ల కుటుంబం రూ.లక్ష కోట్లతో దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్ట్ కట్టినామని గొప్పలు చెప్పుకున్న కెసిఆర్ నాణ్యత ప్రమాణాలు లోపించి మూడేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్ట్ బీటలు వారడం కల్వకుంట్ల వారి అవినీతికి ప్రతీక అని అన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి మన తలాపున ఉన్న గోదావరి నీళ్లను తరలించడానికి కట్టిన ప్రాజెక్ట్ కూడా నాణ్యతతో కట్టకుండా లక్ష కోట్ల రూపాయలు దోచుకుపోయారన్నారు. మన బ్రతుకులు మారుతాయని, మన కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఇస్తే మన రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకుని మనల్ని మోసం చేసిందన్నారు. ఇకనైనా మోస పూరిత వాగ్దానాలు చేసే వాళ్ళను నమ్మవద్దని, ఈ దేశ స్వాతంత్ర్యం కోసం పుట్టిన కాంగ్రెస్ పార్టీని, తెలంగాణ స్వరాష్ట్ర కలను తీర్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలయ్యే పథకాలు. రైతు భరోసా ద్వారా ఉచిత విద్యుత్, రూ.2 లక్షల రైతు రుణమాఫీ, ప్రతి ఏటా పట్టాదారులకు 15000/- రూపాయలు, కౌలు రైతులకు 12000/- రూపాయలు, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అను సంధానం చేసి వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా మహిళలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.2500/- రూపాయలు అందిస్తామన్నారు. చేయూత పథకం ద్వారా వద్ధులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు, వికలాంగులకు, బీడీ కార్మికులకు ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికీ రూ.4000/- రూపాయల పెన్షన్ అందిస్తామన్నారు. యువ వికాసం ద్వారా విద్యార్థులకు ఫీజ్ రీ ఇంబర్సమెంట్ అందించి పేద విద్యార్థులందరికీ ఉచిత ఉన్నత విద్యను అందించి రూ.5 లక్షల వరకు విద్యార్థులకు అందిస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి ఏటా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. ప్రజలందరూ నా వాళ్ళే అని, అన్ని వర్గాల ప్రజలకు పట్టాలు అందించేలా కషి చేస్తా అని, సాగు చేసుకునే వారికి ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామన్నారు. ఈ ఆరు గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని హామీలు ఇచ్చి ప్రతి ఇంటికి ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్లాన్ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, ఎస్సి, ఎస్టీ లకు 6 లక్షల రూపాయలు కల్పిస్తామని, ఇండ్ల స్థలాలు లేని వారికి ఉచితంగా 250 గజాల ఇళ్ళ స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మిస్తామన్నారు. అసలు బిఆర్ఎస్.పార్టీ పేదల కోసం సంక్షేమ పథకాలు ఇచ్చారా లేక పార్టీ కోసం ఇచ్చారో అర్థం కావట్లేదని, పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు పంచడం దారుణమన్నారు. నియంత పాలనను అంతమొందించి పేదల పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. అలాగే గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు లబ్ధిదారుల ఎంపికలో బిఆర్ఎస్.పార్టీ వారి కార్యకర్తలను ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలను, పార్టీ పథకాలుగా మార్చి పేదల అభివృద్ధికి అడ్డుపడ్డారన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు చేసి సాగు చేసే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామన్నారు. చేతిగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరకు మాజీ ఎమ్మెల్యే గంగాధర్ శెట్టి, కర్ణాటక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి రాధేశ్యామ్, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మరికంటి భవాని రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ సభ్యులు మల్లాది రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-వరంగల్



తూర్పు ఎమ్మెల్యేగా నరేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 12 డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజుయాదవ్, డివిజన్ ఇంఛార్జ్ యెలుగం శ్రీనివాస్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సోలరాజు, ప్రధాన కార్యదర్శి కాశెట్టి వేణు, బూర రమేష్, చిలుక శ్రీధర్, మోసిన్, కొలిపాక శ్రీను, తరిగొప్పల శంకర్, వాసు, రాంబాబు, నర్సయ్య పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో భారీ మెజార్టీ దక్కేనా..?

మొదటి పేజీ తరువాయి...

అభ్యర్థిగా రంగంలోకి దిగిన అరూరి రమేష్, తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి కొండేటి శ్రీధర్‌పై 86 వేల 349 ఓట్ల భారీ మెజార్టీతో గెలిచారు. రెండోసారి 2018 ఎన్నికల్లో 'అరూరి', తన సమీప టిజెఎస్ ప్రత్యర్థి పగిడిపాటి దేవయ్యపై 99 వేల 240 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. దీంతో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చతికిలపడింది.

'హ్యాట్రిక్' కోసం 'అరూరి'

గత రెండు ఎన్నికల్లో భారీ మెజార్టీలతో విజయం సాధించి రాష్ట్ర ప్రజల దృష్టిలో పడ్డ వర్ధన్నపేట ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్ తాజా ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించి హ్యాట్రిక్ సాధించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి మొగ్గు కనిపిస్తుందన్న ప్రచారంలో సైతం 'అరూరి' తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ వైపు ఓటర్లు మొగ్గు చూపుతున్నారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో తమ శిబిరంలో వున్న లోపాలను ఎప్పటికప్పుడు చక్కదిద్దుకుంటున్నారు. పోల్ మేనేజ్‌మెంట్‌లో దిట్టగా వున్న 'అరూరి' పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతూ ఘన విజయం మనదేనని వారిని తట్టి ముందుకు నడిపిస్తుండడం గమనార్హం.

కాంగ్రెస్‌లో కలవరం

వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కె.ఆర్ నాగరాజుకు కాంగ్రెస్‌లోని కీలక నేతలు సహకరించడం లేదు. వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సొంత నియోజకవర్గమైన వర్ధన్నపేటలో స్వయంగా ప్రచారానికి నేటికీ దిగకపోవడం గమనార్హం. కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ ప్రచారంలో ఎక్కడా పాల్గొనడం లేదు. ఎర్రబెల్లి స్వర్ణ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతల మధ్య సమన్వయం కుదిర్చి ఐక్యంగా పార్టీని నడిపించాల్సి వుండగా, అంటీఅంటనట్టు, ముట్టీ ముట్టనట్టు వ్యవహరిస్తున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. గతంలో ఈ ఎన్నికల్లో 'ఎర్రబెల్లి' దంపతులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసి నాలుగుసార్లు ఓటమి చవిచూశారు. సొంత నియోజకవర్గంలో సైతం సమన్వయం చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి దిశానిర్దేశం లేకుండా పోయింది.

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ
1952	పెండ్యాల రాఘవరావు	పిడిఎఫ్
1952(ఉప)	ఎఎల్ఎన్ రెడ్డి	పిడిఎఫ్
1957	ఐవి రామనర్సయ్య	కాంగ్రెస్
1962	కె. లక్ష్మీనర్సింహారెడ్డి	ఇండి
1967	టి. పురుషోత్తంరావు	ఇండి
1972	టి. పురుషోత్తంరావు	ఎస్‌టిపిఎస్
1978	మాచర్ల జగన్నాధం	జనతా
1983	మాచర్ల జగన్నాధం	కాంగ్రెస్
1985	వన్నాల శ్రీరాములు	బిజెపి
1989	టి. రాజేశ్వర్‌రావు	బిజెపి
1994	ఎర్రబెల్లి దయాకర్‌రావు	టిడిపి
1999	ఎర్రబెల్లి దయాకర్‌రావు	టిడిపి
2004	ఎర్రబెల్లి దయాకర్‌రావు	టిడిపి
2009	కొండేటి శ్రీధర్	కాంగ్రెస్
2014	అరూరి రమేష్	టిఆర్ఎస్
2018	అరూరి రమేష్	టిఆర్ఎస్

కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్

నవతెలంగాణ-ఐనవోలు



మండలం నర్సింహుల గూడెం, ముల్కలగూడెం, కొండపర్తి, వనమాల కనపర్తి,ఉడుత గూడెం, లింగమొరిగూడెం, రాంనగర్, ఒంటిమామిడిపల్లి గ్రామాల్లో టిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ కి స్థానిక నాయకులు కార్యకర్తలు డప్పు చప్పుళ్లతో, కోలాటాలతో, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో పదేళ్లపాటు మీలో కుటుంబ సభ్యుడిగా ఉండి మీ కష్ట సుఖాలలో అండగా ఉన్నానని, ఇప్పుడు వివిధ పార్టీల నాయకులు వచ్చి మాయమాటలు చెబితే నమ్మవద్దన్నారు. వంగి వంగి నమస్కారాలు పెడుతూ ప్రజలను వంచించడానికి వస్తున్న ఇతర పార్టీ నాయకులను గ్రామాల్లో తరలికొట్టాలని సూచించారు. సీఎం కేసీఆర్ చేసిన అభివద్ధి నియోజకవర్గానికి తెచ్చిన నిధులు, ఇతర కార్యక్రమాలు ప్రజలకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండి నోట్లో నాలుకల నేను నిలిచాను. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఎత్తులు వేసినా చివరికి వర్ధన్నపేటలో గులాబీ జెండా అనే ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. 50 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ చేయని అభివద్ధి పదేళ్లలో బిఆర్ఎస్ చేసిందని సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిగా తెలంగాణ ప్రజలకు ఏం కావాలో తెలుసునని పేర్కొన్నారు. తెలంగాణ స్టీరింగ్ ఢిల్లీ చేతిలో పెడితే మళ్ళీ గల్లీలో పోరాటాలు చేయక తప్పదు. బీజేపీ కేంద్రంలో ఉండి తెలంగాణ రాష్ట్రానికి చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదని పన్నుల రూపంలో వేల కోట్లు తీసుకొని తెలంగాణ ప్రజలకు ఆశించిన స్థాయిలో పదేళ్లలో ఏం అభివద్ధి చేసిందో చెప్పాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ పేరిట కేంద్రంలో రాష్ట్రంలో దోచుకోవడానికే కార్పొరేట్ సంస్థలకు రాష్ట్రాన్ని అప్పగించడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని తెలిపారు. తనను మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే కెసిఆర్, కేటీఆర్ ల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి, పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మోహన్, రైతుబంధు అధ్యక్షులు సమ్మయ్య, దేవాలయ చైర్మన్ జైపాల్‌యాదవ్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, దర్గా సొసైటీ వైస్ చైర్మన్ బాబు, రాజశేఖర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న ఎర్రబెల్లి

మొదటి పేజీ తరువాయి...

సూట్ కేసులలో డబ్బులు తెచ్చుకొని ఓట్లు కొనాలనీ చూస్తున్న కాంగ్రెస్ వాళ్ళని కాపాడతారా..? మీరే ఆలోచించుకోవాలని మంత్రి ఎర్రబెల్లి కోరారు. కరోనా సమయంలో ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఒక్కసారి కూడా మన కష్టాలను పట్టించుకున్నది లేదు. కేవలం ఎన్నికల కోసమనే ఇప్పుడు వచ్చి తర్వాత వెళ్లిపోయే వలసపక్షులు వీళ్ళు.. కానీ మీ దయన్న ఎప్పుడూ మీ మధ్యలోనే ఉంటూ మీ ఆపదల్లోనూ, ఆనందాల్లోనూ మీతోడుండేవాడు అని అన్నారు. నేను ఒకటే నమ్ముతున్నాను ఈ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో నా పై ఎటువంటి అవినీతి మచ్చ లేదు. అలాంటిది మీరు నా వెంట ఉంటారని, ఇంకా రాబోయేరోజుల్లో మన గ్రామాలను తండాలని బాగా అభివృద్ధి చేసుకొని దేశంలోనే ఆదర్శ నియో జకవర్గంగా నిలిపేలా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, డైరెక్టర్ వెంకట్ నారాయణగౌడ్, సర్పంచులు లకావత్ శోభన యాకూబ్ నాయక్, సర్పంచ్ పోసాని పుష్పలీలసంతోష్, వెంకటాపురం సర్పంచ్ లింగన్న గౌడ్‌లు పాల్గొన్నారు.

గులాబీ గూటికి రమేష్



నవతెలంగాణ-పర్వతగిరి

గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారిని పక్కన పెట్టి రెడ్డి, రావులకే ప్రాధాన్యతనిస్తున్న వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజు వ్యవహార శైలిపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన కొమ్ము రమేష్ శనివారం గులాబీ గూటికి చేరాడు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో కు ఆకర్షితుడై, స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్ పని తీరు నచ్చి తాను బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రెండు మూడు రోజుల్లో యూత్ కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు ఉంటాయని అన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించి సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి...

జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే దిశలో అందరూ సహకరిస్తున్నారని తెలిపారు. ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకునే విధంగా తోడు ఉండాలని చేతి గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. కర్ణాటక తరహాలో ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను అధికారం చేపట్టిన 100 రోజుల్లో అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాలయాపన చేస్తూ, ఎన్నికలలో రాజకీయ లబ్ది పొందడానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ కొట్టి హామీలు ఇస్తున్నారని, వాటిని ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్, బిజెపిలకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్, ఎంపీటీసీ .....

శాయంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీలకు చెందిన మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు, పెద్దకోడపాక సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, ఏపీఆర్ యువసేన అధ్యక్షుడు కోగిల అర్జున్, ప్రముఖ న్యాయవాది మామిడి చిరంజీవి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు బాసాని లక్ష్మీనారాయణ తో పాటు మండలంలోని జోగంపల్లి, కొప్పుల, పెద్దకోడపాక, గోవిందాపూర్, మాందారిపేట, శాయంపేట గ్రామాలకు చెందిన 100 మంది నాయకులు, కార్యకర్తలు జిఎస్ ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్టంగూరి రామ నర్సింహారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, మారపల్లి రవీందర్, దుబాసి కృష్ణమూర్తి, డిటి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌కు విస్తృత ఏర్పాట్లు : అదనపు కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

ఇంటి వద్దే ఓటు వేసే ప్రక్రియకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు బల్దియా అదనపు కమిషనర్ అనీష్ రషీద్ తెలిపారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హల్‌లో సిబ్బందికి హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ అంశాలపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 23,24,25 తేదీల్లో వృద్ధులు, వికలాంగులకు 12-డిలో పేర్కొన్న విధంగా ఇంటి వద్దకే వెళ్లి ఓటింగ్ చేయించడం జరుగుతుందని ఇందుకోసం 3బృందాలను ఏర్పాటు చేశామని, 20,21,23 తేదీల్లో ఎల్‌బీకళాశాలలో ఎన్నికల విధులునిర్వహించే పీఓలు, ఏపీఓలు, ఓపీఓలకు పోస్టల్ ఓటింగ్ కోసం 2 ఫెలిటిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,25,26 తేదీల్లో బల్దియా ప్రధాన కార్యాలయంలోని ఆర్‌ఓ కార్యాలయంలో అత్యవసర విధులు నిర్వహించే పోలీస్, ఇతర సిబ్బందికి ఓటింగ్ అవకాశం కల్పించడం జరిగిందని ఇందుకోసం 7 బందాలను ఏర్పా టు చేయడం జరిగిందని వీరికి బల్దియా కౌన్సిల్ హల్ లో శిక్షణ అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అదనపు కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మాస్టర్ ట్రైన్ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ తూర్పు సప్లమెంటరీ

ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి : కలెక్టర్

- 288 బీయూ వరంగల్ తూర్పుకు కేటాయింపు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ శనివారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫ రెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పీ ప్రావీణ్య, వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి రిజ్వాన్ భాషా షేక్, ఆర్డీవో వాసు చంద్ర ఎన్నికల విభాగం సూపరిండెంట్ విశ్వ నారాయణ సంబంధిత రాజకీయ పార్టీ ప్రతినిధుల ఆధ్వర్యం లో వరంగల్ తూర్పు సప్లమెంటరీ ర్యాండ్ మైజే షన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య రాజకీయ పార్టీ నాయకులకు రాండ్ మైజేషన్ ప్రక్రియ గురించి వివరిస్తూ వరంగల్ తూర్పు నియోజకవర్గానికి రిజర్వులో అందుబాటులో ఉంచుకుంటున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి 02 బ్యాలె ట్ యూనిట్లు, అవసరం ఉన్న మేరకు సీఈవో కి విన్నవించిన మేరకు రిజ ర్వులో ఉన్న వాటిని వీరికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాండ మైజేషన్ ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం జిల్లా ఎన్నికల అధికారి సంతకాలతో కంటెస్టింగ్ క్యాండిడేట్స్ కు నివేదికలు అందించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో పోటీ లో ఉన్న అభ్యర్థులు, ప్రతినిధులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన బీఆర్ఎస్, బీజేపీలు



- లోపాయికారి ఒప్పందంలో రెండు పార్టీలు
- కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తాం
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్, బీజేపీల పట్ల ప్రజల్లో విశ్వాసంలేదని ఆ రెండు పార్టీలు లోపాయికారి ఒప్పందంతో ముందుకు పోతున్నాయని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం వరంగల్ నగరంలోని శివనగర్ సీపీఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టడంలో బీజేపీ విఫలమైందన్నారు. కేంద్రంపై బీఆర్ఎస్ వైఖరి మారడం, లిక్కర్‌కేసులో కవితను అరెస్టు చేయకపోవడం తదితరకారణాలతో బీఆర్ఎస్, బీజేపీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని ప్రజలు భావిస్తున్నారని అందుకే బీజేపీ నుండి నాయకులందరూ కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ హామీలను కూడా ప్రజలు నమ్మడం లేదని, కేసిఆర్ మాటల మనిషే అని తేలిపోయిందన్నారు. తెలంగాణ ఉద్యమమే నీళ్లు, నియామకాల కోసం జరిగిందని, కానీ యువకులకు ఉద్యోగాలు రాలేదని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, నియామకాలన్నీ లీకేజీల మయంగా మారిపోయాయని దుయ్యబట్టారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే మునిగి పోయిందని, కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదన్నారు. దీంతో బీఆర్ఎస్ ప్రజల్లో విశ్వాసం కో ల్పోయిందని, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు కూడా ప్రజల సంక్షేమాన్ని మరిచి స్వలాభం కోసమే పని చేశారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణిలో అన్నీ లొసుగులేనని, లక్షలాది మంది సన్న, చిన్న కారు రైతుల బతుకులు రోడ్డున పడ్డాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకే ధరణి వర ప్రసాదంగా మారిందని అన్నారు. ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల అవగాహన చేసుకోవడం జరిగిందని, ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్ రావు, జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్,మారుపాక అనిల్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే బాషుమియా, బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, దండు లక్ష్మణ్, వీరగోని శంకరయ్య, తోట చంద్రకళ, గుండె బద్రి, జన్ను రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి

హనుమకొండ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో సీపీఐ ఎన్నికల అవగాహన పెట్టుకుందని, పొత్తు ధర్మాన్ని పాటిస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రం లోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరి గిన సమావేశంలో చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వాతావరణం అనుకూలంగా ఉందని, ప్రజాసమస్యలు పట్టని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ సమావేశంలో తక్కళ్లపెల్లి శ్రీనివాస్ రావు, కర్రె బిక్షపతి, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మారుపాక అని ల్, మండ సదాలక్ష్మి, మద్దెల ఎల్లేష్, ఉ ట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్,డాక్టర్ పల్లే రు వీరాస్వామి, నేదునూరి రాజమౌళి, జక్కు రాజుగౌడ్, కామెర వెంకటరమణ, నకీర్త ఓదెలు, కొట్టెపాక రవి, బాషబోయిన సంతోష్, మాలోతు శంకర్, మంచాల రమాదేవి, ఆర్. దీనా, కండె నర్సయ్యలు పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డంకి కాంగ్రెస్‌కు ఓటేస్తే అధోగతే : పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

నియోజకవర్గ అభివృద్ధికి కోర్టుల్లో స్టేలు తీసుకొచ్చి అడ్డంకిగా మారుతున్న కాంగ్రెస్‌కు ఓటేస్తే అధోగతి పాలుకాకతప్పదని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 4, 5, 6,7,8,18 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పెద్ది మాట్లాడుతూ గడిచిన ఐదేండ్లలో నియోజకవర్గ అభివృద్ధికి సీఎంకేసీఆర్ ఆశీస్సులతో రూ. 2000 వేలకోట్లనిధులు తీసుకొచ్చానన్నారు. రూ. 340 కోట్లతో పైప్‌లైన్‌వేసి పాకాలకు గోదావరి నీళ్లను తీసుకొచ్చానన్నారు. 30యేండ్ల పాటు వివిధ పదవులను అనుభవించిన నాయకులు కాంగ్రెస్ అభ్యర్థిగా తనపై ప్రత్యర్థిగా పోటీచేస్తున్నాడన్నారు. నియోజకవర్గానికి చేపట్టిన అభివృద్ధి ఎంటో చెప్పుకోలేకపోవడం సిగ్గుచేటన్నారు. తనకు ఒకే సారి అవకాశం ఇస్తేనే జిల్లా ఆసుపత్రి తీసుకొచ్చాననీ, మెడికల్ కాలేజి మంజూరు తీసుకొచ్చానన్నారు. టీ హబ్‌ను తీసుకొచ్చి కార్పోరేట్‌స్థాయిలో రోగనిర్ధారణ పరీక్షలు అందుబాట్లోకి తీసుకొచ్చానని చెప్పారు. గురుకులాలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా అవకాశాలను కల్పించామన్నారు. రోడ్లు, బ్రిడ్జిలు నిర్మాంచానని, పాకాల ఆడిటోరియం, వివిధ కుల సంఘాల కమ్యూనిటీ భవనాలు పలు పూర్తి కాగా మరికొన్ని వివిధదశలో కొనసాగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కోర్టుల్లో స్టే తీసుకొచ్చి అడ్డుకునే ప్రయత్నం చేసినా ఎస్‌డీఎఫ్ కింద రూ. 8 కోట్ల అదనపు నిధులను మంజూరు తీసుకొచ్చామన్నారు.

పట్టణంలో ఇంకా అనేక మౌళిక సదుపాయాలు కల్పించడానికి నిధులు మంజూరు అయ్యాయని మిగిలి పోయిన పనులన్నీ పూర్తి చేయాలంటే తనను మరో సారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నర్సంపేటలోనే ఐదేళ్ల పాటు అందుబాట్లో ఉంటూ సేవలందించే నాయకుడు కావాలో వరంగల్, హైదరాబాద్ వంటి నగరాల్లో ఉండే కాంగ్రెస్ అభ్యర్థి కావాలో ఈ ఎన్నికల ద్వారా తేల్చుకోవాలన్నారు. పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి పురోభివృద్ధి సాధించడానికి ఓటేసి గెలిపించి ఆశీస్సులు అందజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లా మనోహరెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ, కౌన్సిలర్‌లు శీలం రాంబాబు, వార్డు అధ్యక్షులు సాలయ్య, బీఆర్ఎస్ నాయకులు శీలం సత్య నారాయణ, కౌన్సిలర్‌లు వేల్పుగొండ పద్మరాజు, రామస హాయం శ్రీదేవి, మునిముల రాజు, గందె చంద్రమౌళి, గోనె యువ రాజు, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టూరిస్టులు కావాలా..సేవ చేసే వారు కావాలా..?

ఐదేండ్లకోసారి వచ్చివెళ్లే టూరిస్టులు కావాలో.. అందుబాటులో ఉంటూ సేవలందించే వారు కావాలో ఎన్నికల్లో తేల్చాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం బీఆర్ఎస్ కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ ఏఐసీసీ నేత రాహుల్ రోడ్డు షో అట్టర్ ప్లాఫ్‌గా ముగిసిందన్నారు. పట్టుమని పది వేల మంది కూడా రాని రోడ్డు షోలో రాహుల్ గాంధీ కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేయాలని అడగకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బహుషా అభివృద్ధిని వీక్షించి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేయాలని అడగకపోవచ్చని తాను భావిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బత్తిని శ్రీనివాస్, కంది కృష్ణచైతన్య, లక్నెపెల్లి సర్పంచ్ గొడిశాల రాంబాబు, పాత్కాల కొమ్మాలు, బోళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-సంగెం

మండలంలోని గవిచర్లలో అంబేద్కర్ వివో, లోహి తలో జ్యోతి గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీపీఎం భవాని శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా డీపీఎం మాట్లాడుతూ రైతులు మధ్యదళారుల చేతుల్లో మోసపోకుండా (సెర్ప్) ఐకెపి సంస్థ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని తెలిపారు. వరి ధాన్యం మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2203, సాధారణం రకానికి రూ.2183లు రైతులు పొందవచ్చన్నారు. తేమ17 శాతము, తాలు, మట్టి లేకుండా నాణ్యతా ప్రమాణాలతో సెంటర్ కు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ సాగర్, అఖిల్, ఎపియం కిషన్, సీసీలు రాజయ్య, స్వరూప, శ్రీమతి, ఉమాదేవి, పావని, సునీత, శారద, అంబిక, రజియా, స్రవంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
హనుమకొండ
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

ప్రజా ప్రయోజనాలను కాపాడే అభ్యర్థులనే గెలిపించాలి : వెంకట్రాములు



నవతెలంగాణ-హన్మకొండ

శాసనసభ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కార్మికుల, ఉపాధి కార్మికుల డిమాండ్స్ చేర్చడాన్ని స్వాగతిస్తున్నట్లు బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు తెలిపారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేలు అందజేయడం, ఇంటి స్థలం లేని వారికి 120 గజాల జాగా ఇచ్చిఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందజేయడం, ఉపాధిహామీ పనులను ఏడాదిలో 150 రోజులు, కూలీ రేటు పెంచడం,57 ఏళ్ల వారికి నెలకు రూ.4వేల పెన్షన్ అందజేయడం, 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ.2500లు ఇవ్వడంతో పాటు ఉచిత బస్సు ప్రయాణ, ఉచిత విద్య ,వైద్యం మొదలైన వాటిని ఎన్నికల ప్రణాళికలో చేర్చడం స్వాగతించాల్సిన అంశాలన్నారు. అన్ని వర్గాలప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా చైతన్యంతో ఆలోచించి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాకంటక పాలనచేస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకులకు తగిన గుణపాఠం చెప్పి ప్రజల ప్రయోజనాల కోసం పాటుపడే అభ్యర్థులను గెలిపించాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య



నవతెలంగాణ-కాజీపేట

దళితుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిసెంబర్ 4న నిర్వహించనున్న దళిత సమ్మిట్ ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య కోరారు. కాజీపేట మండలంలోని ఫాతిమానగర్‌లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగ హక్కులపై దాడి తీవ్రతరమైందని, దళిత,గిరిజన,మైనార్టీ , మహిళలపై దాడులు,హత్యలు, అత్యాచారాలు విపరీతంగా పెరిగాయని. రాజ్యాంగ కల్పించిన హక్కులు అట్టడుగు వర్గాలైన దళిత గిరిజనుల, మహిళలు, మైనార్టీలకు దూరమైతున్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లు, సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తూ భారతరాజ్యాంగం స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తుందని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం దేశవ్యాప్తంగా అమలు చేయాలన్నారు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ ఆపాలని, ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. ప్రతి కుటుంబానికి 125 గజాల ఇంటి స్థలం ప్రభుత్వం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అమలుకు చట్టం తీసుకురావాలని, ప్రైవేట్ విద్య, వైద్య సంస్థల్లో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం అమలు చేయాలని, దళితులకు జీవో నెంబర్ 342 ప్రకారం ఇస్తున్న ఉచిత విద్యుత్ 101 యూనిట్ల నుండి 300 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలనే నినాదంతో శ్రామికవర్గం, దళిత, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ కార్యక్రమంలో పాల్గొని వి జయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు ఎడ్ల యాదగిరి, ఎనగందుల సతీష్, లక్ష్మి, కొలుగూరి రమేష్, విస్లావత్ శత్రు తదితరులు పాల్గొన్నారు.

ఏకశిలలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం కేయూసీ రోడ్, హన్మకొండలోని ఏకశిల హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని, దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించడానికి ఓటు వేయడం అనేది చాలా ముఖ్యపాత్ర వహిస్తుందన్నారు.రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కుల, మత, జాతి అనే బేధం లేకుండా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకొని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి ఆధ్వర్యంలో తరగతి ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు హామీ పత్రాలను అందించి, ఆహామీ పత్రాలను విద్యార్థి వారి కుటుంబసభ్యుల సంతకాలు సేకరించి మండలకార్యాలయంలో అందజేయడం జరిగింది. ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, శ్రీకాంత్, రవి, గుర్మిత్కర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

భారీ మెజారిటీతో గెలుస్తా.. ఇదే జోష్‌తో పనిచేయండి

- బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

రాబోయే ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుస్తానని ఇదే జోష్‌తో పనిచేయాలని బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఇంటీరియర్ డిజైనర్స్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి కుటుంబ సమేతంగా ఇక్కడికి వచ్చి ఎన్నో ఏళ్లుగా కూలీలుగా పని చేస్తున్నటువంటి కార్మికులందరికీ అండగా ఉంటానని భరోసాఇచ్చారు. మీరందరూ కూడా పనివాళ్ళు కాదని నా ఇంటి వాళ్లన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సంక్షేమం కోసం వారి బాగోగుల విషయంలో అనేక పథకాలను అందించి అండగా నిలిచిందన్నారు.ఎన్నో ఏళ్లుగా ఇక్కడున్న మీకు కొన్నిసమస్యలు ఉన్నాయని కొన్ని సమస్యలు నెరవేరాయని ఇంకా కొన్ని సమస్యలు అలానే ఉన్నాయని వాటిని త్వరలోనే పరిష్కారం చేయడానికి కృషి చేస్తానన్నారు. అందరికి ఉపాధి కోసం నిరంతరం పని చేస్తున్నానని కార్మికుల బాగోగులకోసం మే నెలంతా కార్మిక మాసోత్సవాన్ని నిర్వహించి కార్మికుల అభివృద్ధి సంక్షేమం దిశగా పనిచేశానన్నారు. భారీ మెజారిటీతో మేము గెలవబోతున్నామని, 50 వేలకు పైచిలుకు మెజారిటీ రాబోతుందని ముచ్చటగా మూడోసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడుతుందని సీఎం కేసీఆర్ అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిక్, సోను, సహిద్, సలీం, బాబా, అజాద్, సాజిద్ అలీ, అనూప్, వహిద్, సందీప్, మనోజ్, మున్ని లాల్, శిబులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి ....

కాజీపేట : బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి జరుగుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాజీపేట 63వ డివిజన్ పరిధిలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి వినయ్‌భాస్కర్ శనివారంఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తమను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. 63వ డివిజన్‌లో రూ.25 కోట్ల రూపాయలతో డివిజన్‌ను అభివద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి పులి రజినీకాంత్, పుప్పాల ప్రభాకర్, రవి, డివిజన్ అధ్యక్షులు రంజిత్, డివిజన్ సీనియర్ నాయకులు సోని, మైముద్, వినయ్‌లు పాల్గొన్నారు.

రైతుల పట్ల చిత్తశుద్ధిలేని కాంగ్రెస్ పార్టీ : గండ్రజ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతాంగానికి కేవలం మూడు గంటల కరెంటు మాత్రమే అందిస్తారని, రైతుల పట్ల చిత్తశుద్ధి లేని పార్టీ కాంగ్రెస్సేనని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి విమర్శించారు. మండలంలోని సాదోనిపల్లి, రాజుపల్లి, కాట్రపల్లి, నూర్జహాన్ పల్లి, నేరేడుపల్లి, అప్పయ్యపల్లి, ప్రగతి సింగారం గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెట్టి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటువేయాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం జరిగిన కార్నర్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమన్నారు. ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల, కార్యకర్తల కష్టసుఖాలలోపాలుపంచుకుంటున్న మచ్చలేని నాయకుడు గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్‌ఎంపీపీ రామిశెట్టిలతాలక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, వంగాల నారాయణరెడ్డి, గుర్రంఅశోక్, మారపల్లి నందం, కుసుమ శరత్, సర్పంచ్‌లు పొడమేకల మమతాసంపత్, గజ్జెల లావణ్య రాజు, ఒంటేరు వనమ్మ వీరస్వామి, జర్పుల మాజీ భాయి వెంకట్రాంనాయక్, ఆకుతోట రాజేష్, రామ్ పూరి సంజీవ రావు, పోతు సుమలత రమణారెడ్డి, ఎంపిటిసి అజ్మీర ఉమారఘుసింగ్, నాయకులు తదతరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యతోనే మెరుగైన ఫలితాలు

- హైదరాబాద్ ఐఎస్‌టీడీ వైస్ చైర్మెన్ డాక్టర్ కె.శ్రీనివాసరావు



నవతెలంగాణ-హసన్‌పర్తి

నాణ్యమైన విద్యతోనే మెరుగైన ఫలితాలు సాధ్యమని హైదరాబాద్ ఐఎస్‌టీడీ వైస్ చైర్మెన్ డాక్టర్ కె.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ సెమినార్ హాలులో ఐఎస్‌టీడీ అకాడమిక్ కనెక్ట్ ప్రోగ్రాం అండ్ ప్యానెల్ డిస్కషన్ ఇండియా ఇన్ కార్పొరేషన్ రైజింగ్ అపార్చునిటీస్ అండ్ చాలెంజెస్ విజయవంతంగా జరిగింది. ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ డెవలప్‌మెంట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఎంబీఏ విద్యార్థులు, అన్నివిభాగాల అధ్యాపకుల ప్రయోజనం కోసం అకాడమిక్ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించిందని ఓయన్‌జిఐ, హెచ్‌ఆర్ డైరెక్టర్ సి.మదన్‌మోహన్ వెల్లడించారు. 'ఐయస్‌టిడి అకాడమిక్ కనెక్ట్ ప్రోగ్రామ్ అండ్ ప్యానెల్ డిస్కషన్-ఇండియా ఇన్‌కార్పొరేషన్ రైజింగ్-అపార్చునిటీస్ అండ్ ఛాలెంజస్' అనే అంశంపై చర్చ ప్రోగ్రాంను విద్యార్థుల అధ్యాపకుల మేనేజ్‌మెంట్ నైపుణ్యాభివద్ధి సామర్ధ్యాల కోసం కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సివిల్ సెమినార్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి తెలిపారు. హెటెరో ల్యాబ్స్ లెర్నింగ్, డెవలప్‌మెంట్-హెచ్‌ఆర్ శ్రీనివాస్ దూలిపాల, ఇన్‌వెంటెడ్‌ఓజీఎస్‌ఐ, డైరెక్టర్-హెచ్‌ఆర్ అండ్ కిట్స్ వరంగల్ పూర్వ విద్యార్థి సి.మదన్‌మోహన్, అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ పీపుల్ డెవలప్‌మెంట్ జీఎం జె.వెంకట్, సరస్ అనలిటిక్స్ ఎంప్లాయీ ఎక్స్‌పీరియన్స్-హెడ్, డాక్టర్ పూనమ్ జిందాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి, ఎంబీఏ విభాగం హెడ్ డాక్టర్ నివేదితరెడ్డిలతో సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడరేటర్ ఆఫ్ ప్యానెల్ డిస్కషన్, ఐయస్‌టిడి హైదరాబాద్ వైస్ చైర్మెన్ డాక్టర్ కె.శ్రీనివాసరావు మాట్లాడారు. యూజర్ ఫ్రెండ్లీ ఎకో సిస్టమ్, క్రిటికల్ ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, పార్టిరల్ థింకింగ్, పార్టిసిపెంట్స్,సొసైటీ ప్రయోజనాల కోసం ఉత్తమమైన మేనేజ్‌మెంట్ స్కిల్స్‌ను హైలైట్ చేశారు. ఇన్‌స్టిట్యూట్ రెండు స్తంభాలయిన ప్రతిఘటన శక్తుల విశ్లేషణ , ప్రభావశక్తుల విశ్లేషణపై నిలబడుతుందన్నారు. హెచ్‌ఆర్ డైరెక్టర్, కిట్స్ పూర్వ విద్యార్థి సి.మదన్ మోహన్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ వి.నివేదిత రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, కిట్స్‌పీఆర్‌ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, విభాగాధిపతులు, డీన్‌లు, కిట్స్ వరంగల్ 130 మంది విద్యార్థులు ఫ్యాకల్టీ, ఎంబీఏ అధ్యాపకులు, డాక్టర్ జి.రత్నాకర్, డాక్టర్ పి.సురేందర్, డాక్టర్ సు నీత, చక్రవర్తి, డాక్టర్ సారిక, శశాంక్, జైపాల్ పాల్గొన్నారు.

ఓటు హక్కు పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో శుభాంజలి మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం ఓటరు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ పాల్గొని మాట్లాడారు. ఓటర్లు స్వచ్ఛందంగా ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఎం అనిల్, సీసీ శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, వీ.ఓ.ఏ.లు తహర, స్వాతి, మహిళ సంఘాల సభ్యులు, ఏఈవో సౌజన్య, అంగన్ వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వైయస్సార్ టీపీకీ రాజీనామా

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని మన్‌పహడ్ గ్రామానికి చెందిన వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింత కింది శ్రీహరి నేత శనివారం తొర్రూర్ మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి చింతకింది శ్రీహరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చింతకింది శ్రీహరి మాట్లాడుతూ బంగారు తెలంగాణ కేసీఆర్ సారథ్యంలోనే సాధ్యమవుతుందని బీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. అందరూ కలిసి బంగారు తెలంగాణ సాధనకు కృషి చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, నాయకులు శీల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ ఆర్థిక సాయం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన చింతపండు యాదలక్ష్మి, బొంకూరి ఎల్లమ్మ, మాదురి వెంకటలక్ష్మి, గాజుల తారమ్మ మృతి చెందగా శనివారం వైస్ ఎంపిపి, సర్పంచ్ దంపతులు చల్లా ఉమా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి, ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున 20వేల ఆర్థిక సాయంగా అందించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యులు ఎడమ లావణ్య, రమేష్, గౌడ సంఘం అధ్యక్షుడు బోంగోని యాదగిరి, గ్రామ పెద్దలు, యూత్ నాయకులు పొన్నం రఘు పాల్గొన్నారు.

ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడిగా లవకుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



చిల్పూర్ మండల ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడిగా వెంకటాద్రి పేట గ్రామానికి చెందిన మంతెన లవ కుమార్ నియామకం కాగా, జిల్లా అధ్యక్షుడు పార్శి కమల్ కుమార్ నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. గౌరవ అధ్యక్షులుగా మారం లింగమూర్తి, కార్యదర్శిగా ద్రాక్షవల్లి వరప్రసాద్, కోశాధికారిగా కలూరి ప్రవీణ్ నియమించినట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో కోశాధికారి ఐత బుచ్చిబాబు, విజయ్,బచ్చు సుబ్రమణ్యం,రాజు, లింగమూర్తి పాల్గొన్నారు.

అంధులకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు అంధ విద్యార్థులకు తమ వంతు ఆర్థిక సహాయం చేసి మానవత్వంచాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాలయేసు బ్రదర్ జేసురాజు మాట్లాడుతూ విజయవాడకు చెందిన స్నేహ ఫౌండేషన్ వారి అంధుల పాఠశాలకు తమ పాఠశాల విద్యార్థులు 78.541రూపాయలను జమ చేసి చెక్కు రూపంలో అందజేశామని తెలిపారు. సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు బాలయేసు విద్యార్థులు,యాజమాన్యం ఎప్పుడు ముందు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాజా, మదన్మోహన్, పాషా, మాధవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-నర్మెట్ట

విద్యార్థుల విద్యా సాధన పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేసి అభివృద్ధి దిశగా ముందుకు నడపాలని రాష్ట్ర పరిశీలకులు ఉపేందర్ అన్నారు. శనివారం పేరెంట్స్ టీచర్ మీటింగ్ సందర్భంగా స్థానిక నర్మెట్ట మోడల్ పాఠశాలలో ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఇంటి వర్ణ భద్రతా వాతావరణం ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో సెక్టోరియల్ అధికారులు నర్సింహారావు, రమేశ్, పాఠశాల పిన్సిపాల్ కె. శరత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేములు సదానందం, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో, చిత్రలేఖనంలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థి జాహ్నవి (10వ)ని సన్మానించారు.



ప్రజల గుండెనిండా కార్మిక జీవి ముద్దుబిడ్డ కనుకారెడ్డి

- పట్టణ సమగ్రాభివృద్ధికి పాటుపడతాం
- ఇంటింటా సీపీఎం అభ్యర్థి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-జనగామ

ప్రజల గుండెల్లో ఉన్న కార్మిక కష్టజీవి మోకు కనకారెడ్డి గడప గడపను తడుతూ తమకు ఓటు వేసి గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి శనివారం జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ, వెంకన్న కుంట, దర్మకంచ, సంజయ్‌నగర్, అంబేద్కర్ నగర పాలకేంద్రం బెత్లెహేంపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డప్పు కళాకారుల బృందాలు, కోలాట బృందాలు బ్రహ్మరథం పట్టారు. మైనార్టీ కాలనీ అంబేద్కర్ నగర్ ధర్మకంచా తదితర స్లం ప్రాంతాలలో ఆదరించి ఆశీర్వదిస్తున్నారు. నిరుపేదల ప్రతినిధి సీపీఎం అభ్యర్థికి తమ ఓటు తప్పక చేస్తామని చెప్తున్నారు. ఈసందర్భంగా సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఉద్యమిస్తున్న రైతాంగ ఉద్యమ నేత మోకు కనకారెడ్డి సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి మీ ప్రతినిధినిగా అసెంబ్లీకి పంపించాలి కోరారు. ప్రజలు ఆదరించి గెలిపిస్తే అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. జనగామ పట్టణంలో స్వచ్ఛమైన మంచి నీరును అందిస్తాం అన్నారు. ఉపాధికి ఇండస్ట్రియల్ క్యారిడార్ పరిశ్రమలు జనగామ పట్టణంలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం అని చెప్పారు. జనగామ పట్టణంలో ఒకటో వార్డులోని అంబేద్కర్ కాలనీలో పార్కును అభివృద్ధి చేస్తాం, రంగప్ప చెరువును పర్యాటక కేంద్రంగా ట్యాంక్‌బండ్ నిర్మిస్తామన్నారు. శాశ్వతమైన వరద నీటికి డ్రైనేజీని ఏర్పాటు చేస్తాం, ముస్లిం మైనార్టీలకు శాది ఖాన ఏర్పాటు చేస్తామన్నారు. జనగామ పట్టణంలో కోతులను శాశ్వతంగా షామీర్పేట దగ్గర పార్కును ఏర్పాటు చేసి అందులో వాటికి ఆశ్రయాన్ని కల్పిస్తాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో



సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, సింగారాపు రమేష్, సీనియర్ నాయకుడు బోట్ల శ్రీనివాస్, జోగు ప్రకాష్ సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్ ఎండీ అజార్ గంగపురం మహేందర్ బిట్ల గణేష్ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్నె వెంకట మల్లయ్య, పందిళ్ళ కళ్యాణి, పల్లెల లలిత, బోట్ల శ్రావణ్, దూసరి నాగరాజు, సీనియర్ నాయకులు కామ కృష్ణమూర్తి, అంజమ్మ, రజిత, ఎండి గౌసియా, నాజియా, ఎండీ మునిర్, నాగమణి, శివ, చందు, డప్పు కళాకారులు, కోలాట బృందం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి సీపీఎంలో చేరిక

లింగాలఘనపురం : జనగాం సీపీఎం పార్టీ కార్యాలయంలో సీపీఎం పార్టీ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకా రెడ్డి మండల భాద్యుల తూటి దేవాదానం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ యువజన నాయకులు కొత్తపల్లి కిరణ్ భారత కమ్యునిస్ట్ పార్టీ మార్క్సిస్టు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్లెం గ్రామ శాఖ కార్యదర్శి మబ్బు వెంకటేష్ మండల కమిటీ సభ్యుడు మబ్బు ఉప్పలయ్యసిపియం పార్టీ నాయకురాలు పల్లెర్ల లలిత, అతియ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ భవిష్యత్తు

- పల్లె పల్లెల్లో ప్రచారం జోరు
- శ్రీహరి గెలుపు ఖాయం
- జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోకల శివ కుమార్ గుప్తా

నవతెలంగాణ-రఘునాథపల్లి

మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే తెలంగాణకు భవిష్యత్తు ఉంటదని స్టేషన్‌ఘన్పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు ఖాయమని జనగామ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పోకల శివ కుమార్ గుప్తా, మైనార్టీ సెల్ సెల్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ భాష్మియా అన్నారు. శనివారం రఘునాథ్‌పల్లి మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో పెద్ద ఎత్తున మహిళలు ప్రచారాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేసి మరోసారి మోసపోవద్దని అన్నారు. కడియం శ్రీహరి గెలుపే లక్ష్యంగా ప్రతి గ్రామంలో కార్యకర్తలు పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు మల్కాపురం అన్వేష్ గౌడ్, కరిమికొండనాగరాజు,మహిళలు పాల్గొన్నారు.

పెద్ద ఎత్తున బీఆర్ఎస్ ప్రచారం

జఫర్‌గడ్ : మండలంలోని రఘునాథ్‌పల్లి గ్రామంలో సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి పెద్దిరెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎడ్ల రాజు ఆధ్వర్యంలో జోరుగా బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు వెళ్లి శనివారం పార్టీ ప్రచారాన్ని కొనసాగించారు. నియోజవర్గ అభివృద్ధి ప్రదాత కడియం శ్రీహరి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి, ప్రజలకు అందించే పథకాలను ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్‌ను మరచి కాంగ్రెస్ ఓటు వేస్తే ఆగమైపోతామని తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ టి రాజశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోల రాజ్ కుమార్, వార్డ్ మెంబర్ టి.రమేష్, టీ.కనకయ్య, బి.సుధాకర్, చల్ల రాజు, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి

ఈనెల 20వ తేదీన స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరుగు భారీ బహిరంగ సభను పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల జెయింట్ సెక్రెటరీ పులి ధనుంజయ్ గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో శనివారం బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి కోసం గడపగడపకు బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహించి, అనంతరం మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు సీఎం కేసీఆర్ హాజరవుతారని కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు కోరుకొప్పుల రాజు, నాయిని నరేష్ గౌడ్, వడ్లకొండ రంజిత్, దోరి శ్రీధర్, గట్టు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కడియంని అధిక మెజారిటీతో గెలిపించాలి

స్టేషన్‌ఘనపూర్ : తెలంగాణ రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుకోవాలని కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని శివునిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు కుంకుమ బొట్టు పెడుతూ 20న జరగబోయే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బూర్ల లతాశంకర్, పార్శి క్రిష్ణారావు, రంగన్న, అభ్యుదయ సంఘం నాయకులు పోశాల క్రిష్ణ, డైరెక్టర్లు తోట సత్యం, చిగురు సరిత, మాజీ ఎంపిటిసి గుర్రం ఫాతి కుమార్, గుర్రం శ్రీను, కడియం యువసేన నాయకులు బూర్ల రాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా

రంగాపురంలో గడపగడప కాంగ్రెస్

నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే పాలకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నెమరుగమ్ముల ప్రవీణ్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడుతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు...

మండల కేంద్రానికి చెందిన వార్డు సభ్యుడు, మరో 40 మంది గొల్ల కురుమలు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

ఓటు హక్కును బాధ్యతగా ఉపయోగించుకుందాం : ఎన్నికల అధికారి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటు హక్కు సామాజిక బాధ్యతగా గుర్తుంచుకొని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద భారత ఎన్నికల కమిషన్ ఆదేశం ప్రకారం నిర్వహిస్తున్న ఓటర్ల చైతన్యం అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బెలూన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని భారత ఎన్నికల కమిషన్ విస్తృత ప్రచారం చేపట్టిందని అందులో భాగంగానే బెలూన్ ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నదే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉద్దేశంగా పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీన స్థానిక సెలవు ప్రకటించినందున ఓటు హక్కు వినియోగించుకొని 100% ఓటింగ్ నమోదయ్యేందుకు కృషి చేయాలన్నారు. పట్టణాలలో ఓటింగ్ శాతం పెంచేందుకుర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరు

నవతెలంగాణ-గార్ల



ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో బిఆర్ఎస్ గెలుపు ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని, ఎమ్మెల్యే హరిప్రియాను ఓడించడానికి ప్రజలు సిద్దంగా లేరని కామేపల్లి జెడ్పీటిసి బానోత్ వెంకటప్రవీణ్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రాంచందర్ నాయక్‌లు అన్నారు. స్దానిక బిఆర్ఎస్ ఎన్నికల క్యాంప్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిస్వార్ధంగా పని చేసిన తమకు పార్టీలో సముచిత స్థానం కల్పించలేదని నమ్ముకున్నపార్టీ నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుందని మండిపడ్డారు.డబ్బు ఉన్న అహంకారంతో కొంతమంది కాంగ్రెస్ నాయకులు టిక్కెట్‌లను కొనుగోలు చేసి ఎన్నికలలో పోటీ చేస్తున్న నాయకులను చిత్తుగా ఓడించాలని కోరారు.పాలేరులో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఓడిస్తాడని ధీమా వ్యక్తంచేశారు.అభివృద్ధి ప్రదాత, విద్యావంతురాలు హరిప్రియాను రెండవ సారి గెలిపించే బాధ్యత ప్రజలపై ఉందని చెప్పారు.ఎమ్మెల్యే హరిప్రియా గెలుపును కాంక్షిస్తూ ఇల్లందు పట్టణంలో నేడు ఆర్థిక శాఖ, ఐటి శాఖ మంత్రి కేటిఆర్ చేపట్టనున్న రోడ్ షోలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్,ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, సర్పంచ్‌లు భూక్య మోతీలాల్, బి.శ్రీను,కో-అప్షన్ సభ్యులు ఖదీర్, ఇల్లందు జెడ్పీటిసి వాంకుడోత్ ఉమాదేవి, మండల నాయకులు ఎల్. ఉమేష్, పి.రాధాకృష్ణ, యం.శ్రీనివాస్, ఎన్.నరసింహ, యం.శంకర్, బి.బాలు,కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

కోరం కనకయ్యకు బంజరా సంఘం మద్దతు

నవతెలంగాణ-గార్ల



నవంబరు 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యకు సామాజిక బంజార సంఘం మద్దతు ఉంటుందని బంజార యువజన సేవా సంఘం వ్యవస్థాపకులలో ఒకరు,అడ్వకేట్ భూక్య హరినాయక్ అన్నారు. మండల కేంద్రంలో సామాజిక బంజార సంఘం అధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హరినాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ హయాంలో గిరిజనులకు రిజర్వేషన్లు ప్రవేశ పెట్టి గిరిజనుల జీవితాలలో ఆరాధ్య దైవంగా నిలిచారని, కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గిరిజనులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో బిఆర్ఎస్ పార్టీ విఫలం చెందిందని, 12 శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ రిజర్వేషన్‌లు అమలు చేయకుండా గిరిజనులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు న్యాయం చేయని బిఆర్ఎస్ పార్టీని ఇల్లందు నియోజకవర్గంలో ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపునకు గిరిజనులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపిలు మూడ్ లాలు నాయక్, బానోత్ అర్జున్ నాయక్, తేజావత్ రూపాబాయి, నాయకులు భూక్య రాంసింగ్ నాయక్,బి.శ్రీకాంత్, గోపి,రమేష్, బాబురావు, నవీన్, శ్రీను తదితరులు ఉన్నారు.

గడపగడపకి కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని బాలాజీపేట గ్రామపంచాయతీలోని జిగ్నితండాలో శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య చేతి గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం-మహిళ పై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల



ప్రభుత్వ నిషేధిత నాటు సారాను స్వాధీనం చేసుకొని మహిళపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో శనివారం జరిగింది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బి.లావణ్య నాటుసారా తయారీ చేస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి ఆరు లీటర్ల గుడుయను స్వాధీనం చేసుకొని మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. ఈ దాడులలో పోలీసు సిబ్బంది శ్యామ్, శ్రీను తదితరులు ఉన్నారు.

దుగ్గి కృష్ణ గెలుపును కాంక్షిస్తూ ద్విచక్ర వాహనాల ర్యాలీ

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రజలను కోరారు. ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గికృష్ణను గెలిపించాలని సీపీఎం ఆధ్వర్యంలో గార్ల పట్టణంలో శనివారం ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించి కరపత్రలతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ ప్రజల ఓట్లతో గెలిచినన పాలక పార్టీల అభ్యర్థులు తమ స్వలాభం కోసం పార్టీలు మారుతూ నియోజకవర్గ ఓటర్లను మోసం చేస్తున్నారని విమర్శించారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు, దళితులు, గిరిజనులు,అట్టడుగు వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,రైతు, వ్యవసాయ కూలీలు తదితరుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ ప్రజల్లో ఉంటూ నిరంతరం పోరాటాలు చేస్తున్న సీపీఎం అభ్యర్థి దుగ్గి కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు అంబటి వీరస్వామి, జి వీరభద్రం, ఏ.రామకృష్ణ, ఆర్.శ్రీను, బిక్షం, రాము, కోటయ్య, శ్యామ్, కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.



సీపీఐ(ఎం) అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

బయ్యారం : ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం సిపిఐ(ఎం) అభ్యర్థి కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం ప్రచారంలో భాగంగా మండలంలోని బంజర తండాలో సిపిఐ(ఎం) నాయకులు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న, పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి మక్కెన తిరుపతి రావు, సిఐటియు నాయకులు వెన్ను మోహన్, గుర్రం రామన్న, యాకూబ్, జుజ్జురి శ్రీను, కత్తి యాదయ్య, నన్నేసాహెబ్, మెరుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

చేసిన అభివృద్ధి పనులను చూసి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఉషా దయాకర్ రావు కోరారు. శనివారం తొర్రూర్ మున్సిపాలిటీలోని 4,7,9,12,13,వార్డుల మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న తొర్రూరును మున్సిపాలిటీగా, తొర్రూరు కేంద్రాన్ని డివిజన్ కేంద్రంగా చేసి వందల కోట్లతో అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. సాగునీరు, ఇంటింటికి తాగునీరు, 24 గంటల విద్యుత్తు అందిస్తూ రైతుల, మహిళల సంక్షేమానికి ఎన్నో పథకాలు చేపట్టారని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. పది సంవత్సరాల క్రితం పాలకుర్తి నియోజకవర్గం ఎలా ఉందో, నేడు ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలు బేరిజు వేసుకోవాలని అన్నారు. అందుబాటులో ఉండి, అండగా ఉండి, అభివృద్ధి చేసే నాయకుడు ఎర్రబెల్లిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, పోనుగంటి సోమేశ్వర రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు పాల్గొన్నారు.



ఎర్రబెల్లికే మా మద్దతు : రియల్ ఎస్టేట్ వ్యాపారులు

సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుకి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రకటించారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఎర్రబెల్లిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. అభివృద్ధి చేస్తూ అండగా ఉండే నాయకున్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మణిరాజ్, తూర్పాటి రవి, నవీన్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.



వరి సాగుకు నీరు అందించాలని రైతుల వినతి

నవతెలంగాణ-బయ్యారం

వంతుల ప్రకారం రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ శనివారం స్థానిక ఆర్ఐ నారాయణకు రైతులు వినతి పత్రం అందజేశారు. మండలంలోని వెంకట్రాంపురం రైతుల వరి పొలాలకు వంతుల ప్రకారం రావలసిన పెద్ద చెరువు నీటి విషయమై ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్లు అనిల్, విజయ, రాజులతో కలిసి ఏడు బుర్రలు, అంకప్ప బుర్ర, ఇసులాపురం దగ్గర ఉన్నటువంటి రెండు బుర్రలు, తాటి గుంపు దాటాక ఉండేటువంటి బుర్రలను కట్టుకుంటూ చెరువు దాకా వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో అక్కడ ఉన్న రైతులు మరలా యధావిధిగా ఆయా బుర్రలను తేరవడం జరిగిందని, మధ్యలో ఉన్న ఏడు బుర్రల రైతులు వారితో మా బుర్ర కట్టొద్దు అంటూ వాగ్వాదానికి దిగుతున్నారని, ఇటువంటి పరిస్థితుల మధ్య గత 20 రోజులుగా వారికి వంతు కేటాయించడమే తప్ప నీరు మాత్రం పొలాలకు చేరని పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దాదాపు 150 ఎకరాల వరి పొలాలు ఎండిపోయి పశువులకు గడ్డిగా మారుతున్న దుస్థితి ఏర్పడిందని అన్నారు. నీటి పారుదల ఏఈ శ్రీకాంత్ విషయము చెప్పిన ఫలితము లేకపోయిందని, అందువల్ల మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

ప్రతీ ఓటర్‌కు సమాచార స్లిప్పు అందాలి : ఎన్నికల అధికారి

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రతీ ఓటర్‌కు ఓటర్ సమాచార స్లిప్పు అంది తీరాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు.శనివారం మహబూబాబాద్ మండలంలోని ఆమనగల్ శనిగపురం గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సందర్శించి పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బిఎల్‌ఓను ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ తీరును అడిగి తెలుసుకున్నారు. ఓటర్ స్లిప్ నుఇతరులకు ఇవ్వరాదని నేరుగా ఓటర్కే అందాలన్నారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ వీల్ చైర్స్ రాంపులు నీటి సదుపాయం మరుగుదొడ్లు విద్యుత్ సౌకర్యం వంటివి తప్పని సరిగా ఏర్పాటు చేయాలన్నారు వెబ్ కాస్టింగ్ ఉన్నందున సీసీ కెమెరాలు ఏర్పాటుకు త్రీ పిన్ ప్లగ్‌ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. కాంపౌండ్ లేని పోలింగ్ కేంద్రాలకు భారీ కేడ్ చేయించాలని భద్రత పెంచాలన్నారు. కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహసీల్దార్ సహాయ రిటర్నింగ్ అధికారి భగవాన్ రెడ్డి, ఎంపీడీవో, సెక్టోరియల్ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

యువత ఓటు హక్కును ఉపయోగించుకోవాలి...!

నవతెలంగాణ-మరిపెడ

గ్రామీణ ప్రాంత విద్యార్థులు యువతి యువకులు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఓ స్వచ్ఛంద సంస్థ ఆర్గనేషన్ చైర్మన్ కటికనేని నిహాల్ కృష్ణ విద్యార్థుల లోకానికి పిలుపునిచ్చారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్జెఆర్ఎం డిగ్రీ కళాశాల లో 'నిర్వచనం - నిర్ధారణ' అనే అంశంపై ఎలక్షన్ క్యాంపెయిన్ మీద కాలేజీ యువతి, యువకులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంత ప్రాధాన్యత కలిగిందో ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని ఆయన కోరారు. ఎలక్షన్ లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు అవుతున్నాయా ..? కావడం లేదా..? అంశంపై ప్రతి విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితులు స్థానిక ఎమ్మెల్యే పనితీరుపై ఇచ్చిన ప్రశ్నల పేపర్ పై విద్యార్థులకు రాత పరీక్ష ద్వారా అవగాహన కల్పించారు. దీని ద్వారా ఓటు హక్కు పై యువతీ, యువకుల ఎంత మేరకు అవగాహన ఉందో తెలుసుకోవడానికి పరీక్ష పెట్టినట్లు పేర్కొన్నారు. రానున్న కాలంలో ఓటు హక్కు గురించి ర్యాలీలు, సభలు సమావేశాలు నిర్వహిస్తామని నిహాల్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తరుణ్, రితిఫ్,అక్షిత్ జోయల్ విక్టర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

7

నవతెలంగాణ

జయశంకర్

ములుగు - భూపాలపల్లి

ఆదివారం | నవంబర్ 19, 2023 www.navatelangana.com

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : Smt. DANASARI ANASUYA SEETHAKKA,
H. No. 1-98 Jaggannapet Village, Mulugu Mandal of
Mulugu District. 506343.

Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **GENERAL ELECTIONS TO THE TELANGANA LAGISLATIVE ASSEMBLY, 2023**

* Name of Constituency: **109-MULUGU (ST)**

I, **DANASARI ANASUYA SEETHAKKA** (name of candidate), a candidate for the above mentioned election; declare for public information the following details about my criminal antecedents:

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	1-JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, (CRIMINAL COURT FOR AGENCY AREAS) BHADRACHALAM	CASE NO : CC/335/2023 FIR DETAILS: Cr.No.171/ 2022 BURGAMPAHAD PS, BADRADRI KOTHAGUDEM	PENDING TRIAL	U/sec.143,149,341-IPC UNLAWFUL ASSEMBLY AND WRONGFUL RESTRAIN
2	SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD	CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.012/2022 SAIFABAD PS, HYDERABAD	AD PREVENTIVE ARREST	151CrPC STAGED DHARNA BY RAISING SLOGANS DEMANDING THE GOVERNMENT TO INITIATE MEASURES TO REVOKE THE G.O 317 PERTAINING TO TELANGANA PUBLIC EMPLOYMENT AND ZONAL SYSTEM OF ALLOCATION OF JOBS
3	SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD	CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.301/2021 SAIFABAD, HYDERABAD	AD PREVENTIVE ARREST	151CrPC GAVE SLOGANS AGAINST THE GOVERNMENT OF A.P. AND DEMANDED FOR PASS THE TELANGANA BILL IN ASSEMBLY FOR SEPARATE
4	SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD	CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.07/2017 MULUGU PS, MULUGU	PREVENTIVE ARREST & RELEASED	151CrPC DAMAGE THE GOVERNMENT BOARDS BY PASTING MULUG NAME STICKERS ON THE JAYASHANKAR NAME AND CAUSED NUISANCE IN THE PUBLIC AND MADE AGITATIONS TO DECLARE MULUG DISTRICT BY THE GOVERNMENT.
5	SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD	CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.49/2011 S AIFABAD PS HYDERABAD	AD PREVENTIVE ARREST	151CrPC GATHERED AT IN FRONT OF AP SECRETARIAT, HYDERABAD, AND GAVE SLOGANS AGAINST THE GOVERNMENT OF A.P. AND DEMANDED FOR SEPARATE TELENGANA STATE AND THEY WERE SQUATTED ON THE ROAD AND ALSO THEY TRIED TO OBSTRUCT THE FREE FLOW OF THE TRAFFIC
6	SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD	CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.789/2010 SAIFABAD PS HYDERABAD	AD PREVENTIVE ARREST	151CrPC GAVE SLOGANS AGAINST THE GOVERNMENT STATING THAT LEADERS OF RAITHU SANGHAM WERE ARRESTED ILLEGALLY AND DEMANDED THEIR RELEASE.

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
01	NIL	NIL	NIL

* In the case of Election to Council of states or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

DEPONENT



గిరిజన గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం..

కొండాయిలో పక్కా ఇండ్లు నిర్మిస్తాం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ఏటూర్నాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి వాడవాడలా ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నరసింహ రావు ఆధ్వర్యంలో శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి బడే నాగజ్యోతి తో పాటు గ్రామాల్లో పర్యటించారు. ముందుగా మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో నాగజ్యోతి కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేశారు. పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉండి అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టి అందరిని ఆదుకున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని తెలిపారు. అనంతరం ఎలిసెట్టిపల్లి, కొత్తూరు మల్యాల, దొడ్ల కొండయ్ గ్రామాల్లో పర్యటించారు ఇంటింటికి తిరుగుతూ ప్రజలను బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని నాగజ్యోతి గిరిజనులను అభ్యర్థించారు.

కుండాయిలో పక్కా ఇండ్లు నిర్మిస్తాం

భారీ వర్షాలకు వంతెన కట్టుకు పోయి కొండాయి గ్రామం పూర్తిగా మునిగిపోవడం కొంతమంది ప్రాణాలు విడిచిపెట్టడం చాలా బాధాకరమన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే ప్రజలందరికీ పక్కా ఇండ్లు నిర్మించి ఇస్తామని, ఒక మోడల్ కాలనీగా చేస్తామని నాగజ్యోతి గిరిజ నులకు హామీ ఇచ్చారు. తిరిగి జంపన్న వాగుపై వంతెన నిర్మాణం చేపిస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ఏజెన్సీలోని ప్రజలకు పోడు పట్టాలు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టారని, ముందుగా గిరిజనులకు, ఆ తర్వాత గిరిజనేతరులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేయడంమే కేసీఆర్ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ చేప్పే అబద్ధపు ప్రచారాలను ఎవరు నమ్మరాదన్నారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని ఎద్దేవా చేశారు.

ఎంపీటీసీ కుటుంబాన్ని ఆదుకుంటాం

కొండాయి ఎంపీటీసీ దివంగత మల్లెల ధనలక్ష్మి అకాల మరణం చెందడం బాధకరమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. ఆమె కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. కొండాయి చుట్టూ కరకట్ట నిర్మాణంతోపాటు పొలాలు నష్టపోయిన వారికి పరిహారం, ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు సునీల్ కుమార్ ములుగు జిల్లా కో ఆప్షన్ ఎండి ఒలియాబీసలీం ఎంపీపీ అంతటి విజయ, నాగరాజు నాయకులు ప్రదీప్ కుమార్, కాజా పాషా తాడూరి రఘు. కోనూరు మహేష్, సర్పంచ్ కాక వెంకన్న, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ కవిత పర్యటన..

కాటారం స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టేడియంలో బహిరంగ సభ

నవతెలంగాణ-మహదేవ్పూర్

మహాదేవ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు నేడు (ఆదివారం)మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ప్రచార కార్యక్రమం జరగనుంది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు కాటారం మండల కేంద్రంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొంటారు. మహాదేవ్పూర్ మండల ప్రజాప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈవీఎంల రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి: ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు



రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్, ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి. తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్ ఎల్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్స్ ల రెండవ రాండమైజేషన్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ అంకిత్‌తో కలసి నిర్వహించారు. జిల్లాలో మొత్తం బ్యాలెట్ యూనిట్ 378 కంట్రోల్ యూనిట్ 378, వీవీ ప్యాట్స్ 424 పారదర్శకంగా ఎన్ఐసి హైదరాబాద్ రూపోందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో జిల్లా లోని ములుగు నియోజక వర్గానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ విజయభాస్కర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది, ఈడిఎం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

నవతెలంగాణ-భూపాలపల్లి

పోలింగ్ రోజున స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని 108 భూపాలపల్లి అసెంబ్లీ నియోజక వర్గ కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు అభయ్ నందన్ అంభస్తా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమంలో కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు అభయ్ నందన్ అంభస్తా , జిల్లా ఎన్నికల అధికారి, భూపాలపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, జరగబోయె అసెంబ్లీ సాధారణ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు, మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళినీ, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, మైక్రో అబ్జర్వర్లు వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంల తో స్నేహ పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైన మేరకు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ టీం కు ఎన్నికల నిర్వణపై తగు సూచనలు చేయవచ్చని తెలిపారు. పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు జరిగిన సంఘటనలు అన్ని ఎప్పటికప్పుడు తెలియ జేయాలని, ఓటింగ్ తరువాత ఓటరు తన ఓటు ఎవరికి వేసారనే రహస్యాన్ని బయటపెట్టకుండా చూడాలని, వారికి కేటాయించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో వసతులు ఉండేలా చూడాలని తెలిపారు. ఈసమావేశంలో అర్ఓ రమాదేవి, ఎల్‌డిఎం తిరుపతి, సిపిఓ శామ్యూల్, డిఎఫ్ఓ. ఓ. అవినాష్, బ్యాంక్ అధికారులు, సిబ్బంది మైక్రోఅబ్సర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే అసత్యపు ఆరోపణలు.. బిల్ట్ పునఃప్రారంభం..

విలేకరుల సమావేశంలో మెట్టు శ్రీనివాస్

నవతెలంగాణ-మంగపేట



జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజక వర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి చేతిలో తమకు ఓటమి తప్పదనే భయంతోనే కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు తమపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి, రాష్ట్ర రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని మల్లూరు గ్రామంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి హాజరైన మెట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలోని 172 గ్రామ పంచాయతీల్లో ఉన్న ఆదివాసీ, బంజారా సోదరులతో పాటు అన్ని వర్గాల సామాజిక ప్రజలు పోరాట నేపథ్యం గల కుటుంబం నుంచి వచ్చిన బడే జ్యోతికి అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో జరిగిన అన్ని సర్వేలు ములుగులో బడే నాగజ్యోతి గెలుపు ఖాయమని చెబుతున్నాయన్నారు.

బిల్ట్ ప్రారంభానికి చర్యలు

కమలాపురంలోని బిల్ట్ కర్మాగారం మూత పడిన నాటి నుండి నేటి వరకు ఆకంపెనీని తెరిపించేందుకు కేటీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. ప్రభుత్వం నుండి సబ్సిడీతో పాటు కావలిసిన సహాయసహాకారాలు అందిస్తామని ప్రకటించినా ఎవరు ముందుకు రాకపోవడం వల్లే ఇంకా తెరుచుకోలేదన్నారు. కేటీఆర్ ఐటీసీ కంపెనీ తో జరిపిన చర్చలు ఫలించాయని అతి త్వరలో బిల్ట్ కర్మాగారం ప్రారంభమై ఈప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం ఖాయమని తెలిపారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ నాయకులు తోట రమేష్, తాటి కృష్ణ, పచ్చ శేషగిరిరావు, బాడిష నాగ రమేష్, కొమరం ధనలక్ష్మి, చిట్టిమల్ల సమ్మయ్య, రాజమల్ల సుకుమార్, సిద్దంశెట్టి లక్ష్మణరావు, నర్ర శ్రీధర్, సిద్దంశెట్టి వైకుంఠం, కర్రి శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తోనే సమగ్ర అభివృద్ధి.. అధికారంలోకి రావడం ఖాయం



ఎమ్మెల్యే గండ్ర ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి

నవతెలంగాణ-భూపాలపల్లి

బీఆర్ఎస్ తోనే భూపాలపల్లి సమగ్ర అభివద్ధి జరుగుతుందని గతంలో మీరిచ్చిన అవకాశంతో అభివద్ధి చేసి మీముందుకు మళ్లీ వచ్చానని ఆశీర్వదించి మళ్లీ గెలిపించాలని, మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 16 ,17 ,29 వార్డుల్లో ఎమ్మెల్యే రమణారెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో మాజీ శాసనసభ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ బసవరాజు సారయ్యలు పాల్గొన్నారు. ఈసందర్భంగా రామ్ నగర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ... నాడు చిన్న కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి నేడు వరంగల్ తో సమానంగా అభివద్ధి చెందుతుందన్నారు. జిల్లా కేంద్రం అయినప్పటి నుండి భూపాలపల్లి పట్టణ కేంద్రంలో బస్ డిపో, డిగ్రీ, జూనియర్ కాలేజీలు, 350 పడకల ఆసుపత్రి మెడికల్ కాలేజ్ లాంటి ఎన్నో అభివద్ధి పనులు ముఖ్యమంత్రి కెసిఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ల సహకారంతో అభివద్ధి చేసుకున్నామన్నారు. సుభాష్ కాలనీ బస్టాండ్ ఏరియాలోని మురుగునీటితో కంపుకొట్టే స్థలాన్ని దాదాపు రూ.నాలుగు కోట్లతో అందరికీ ఉపయోగపడే విధంగా గ్రౌండ్ గా ఏర్పాటుచేసి అందులో ఇండోర్ స్టేడియం నిర్మాణం కొరకు నిధులు సమకూర్చుకోవడం జరిగిందని తెలిపారు. ఆదరణకు నోచుకోని రామాలయాన్ని దాదాపు రూ.25 లక్షలతో అభివద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. సుభాష్ కాలనీలో సింగరేణి కి కేటాయించిన స్థలంలో జీవిస్తున్న వారికోసం జీవో నెంబర్ 76 తీసుకొచ్చి రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు ఇచ్చిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందన్నారు. ఈసందర్భంగా మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబడ్డ తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ప్రజల సౌకర్యార్థం కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కనీసం గ్రామపంచాయతీ లేని భూపాలపల్లి ని జిల్లాగా ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మందలను పొందిన ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి ఖాయమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణరెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని మధుసూదన చారి కోరారు. అనంతరం కాంగ్రెస్ బిజెపి పార్టీ నుంచి దాదాపు 50 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, భూపాలపల్లి వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మాజీ జెడ్పిటిసి లట్ట రాజబాబు, మున్సిపల్ కౌన్సి లర్ ముంజాంపెల్లి మురళీధర్, బీఆర్ఎస్ నాయకులు అల్లూరి కుమార్, వార్డు ఇన్‌ఛార్జలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూపాలపల్లిని అభివృద్ధి పరిచిందే బీఆర్ఎస్

చిట్యాల:

తెలంగాణ ప్రజల కష్టాల నుండి బయటపడేసేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం పుట్టిందని ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజారిటీతో గండ్ర వెంకట రమణారెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శనివారం మండలంలోని ముచినిపర్తి, చల్లగారిగ, జూకల్, తిరుమలాపూర్, రామచంద్రపురం, జడలుపేట గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద సభను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం అభివద్ధి కోసం ఏర్పడింది బీఆర్ఎస్ పార్టీ అని ఆన్నారు. భూపాలపల్లి ని జయశంకర్ జిల్లాగా మార్చి అభివద్ధి పరిచింది టిఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత పది సంవత్సరాల నుండి అనేక అభివద్ధి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తూ ప్రజా రంజక పాలన కొనసాగిస్తుందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను పరాయి పార్టీల చేతిలో పెడితే రాబోయే రోజులలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తెలంగాణ ప్రజల కష్టాలను తీర్చేందుకే బీఆర్ఎస్ పుట్టిందన్నారు. ప్రజలు ఆలోచించి తమ అమూల్యమైన ఓటును మనకోసం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అంచలంచెలుగా అభివద్ధి కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. గత ప్రభుత్వాలకు మన తెలంగాణ ప్రభుత్వానికి తేడా ప్రజలు గమనించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడానికి ఎన్నో బలిదానాలు చేయడం జరిగిందన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ అన్ని రంగాల్లో అభివద్ధి పరుస్తున్న క్రమంలో తెలంగాణ పట్ల వివక్ష చూపించిన కాంగ్రెస్, బిజెపి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి గ్రామానికి స్వాగతం పలుకుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి.. అఖండ మెజార్టీతో జ్యోతక్కను గెలిపిద్దాం..

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు



ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, అఖండ మెజార్టీతో జ్యోతక్కను గెలిపిద్దామని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ముఖ్యనాయకుల సమావేశం శనివారం ఇంచర్ల ఎంఆర్ గార్డెన్ లో మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి ములుగు అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల ఎన్నికల ఇంచార్జి సమ్మారావుతో కలిసి హాజరయ్యారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నాగజ్యోతి గెలుపుకోసం సైనికుడిలా పనిచేయాలని పిలుపు నిచ్చారు.నాగజ్యోతి ప్రజల మనిషి, ప్రజల సాధక బాధకాలు తెలిసిన నాయకురాలు, ఎన్నికలు రాగానే ఆగమాగంకావద్దు, పగటి వేషాలతో వచ్చే వారి మాయ మాటలు నమ్మి మోసపోవద్దు, ఇదే ఉత్సాహం నవంబర్ 30న ఎన్నికల వరకు తీసుకు పోవాలని సూచి ంచారు. నవంబర్ 30న పోలింగ్ జరుగుతుంది మన మంతా కలిసి మరో 10 రోజులు కష్టపడి కేసిఆర్ ప్రవేశా ఎట్టిన పథకాలను మేనిఫెస్టోను ప్రతి గడపగడపకు తీసుకు పోయి ప్రజలకు వివరించి కారుగుర్తుకు ఓటు వేయమని చెప్పాలని కార్యకర్తలను కోరారు.ఇకనుండి ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు పోయి ప్రజలను చైతన్య పరచి ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వెంకటాపూర్ మండలంలో ప్రపంచ యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంను పర్యాటక హబ్ గా సీఎం కేసిఆర్ ఏర్పాటుచేశారని, మండలంలోని యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. సిఎం కేసిఆర్ మూడవ సారి హ్యాట్రిక్ సీఎంగా అవుతున్నారన్నారు. ఈ నెల 20న జరిగే భారీ ర్యాలీకి 5000 మంది హాజరు కావాలని, అలాగే 24న ములుగు జిల్లా కేంద్రంలో సీఎం ఆశీర్వాద సభకు 10వేల మందికి తగ్గకుండా హాజరుకావాలని సూచించారు .ఈకార్య క్రమంలో మండల జిల్లా రాష్ట్ర సీనియర్ నాయకులు, ఎంపీటీసీ పరిధి క్లస్టర్ ఇంచార్జులు, అన్ని గ్రామాల గ్రామ కమిటీల అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా వారియర్స్, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్‌బాబుకు జననీరాజనం.. అడుగడుగునా ఘన స్వాగతం

నవతెలంగాణ-మల్హార్ రావు



అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న జాతీయ కాంగ్రెస్, తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు అడుగడుగునా మంథని నియోజకవర్గంలో జనంనీరాజనాలు పడుతున్నారు.పూలవర్షంతో ముఖ్యంగా మహిళలు, యువత బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలుకుతున్నారు.శనివారం ముత్తారం మండలములోని ఖమ్మంపెల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా శ్రీదర్ బాబు మాట్లాడారు. ప్రతి మహిళ ఖాతాలో మహాలక్ష్మి పథకం కింద రూ.2500, మహిళలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500 వంట గ్యాస్ సిలిండర్, పింఛను రూ.4000 లకు పెంచుతామని తెలిపారు. రైతు భరోసా కింద రూ.15000 పెట్టుబడి సాయం, రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12000, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా కార్డులు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు.ఈ నెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

c
m
y
k

పుట్ట మధును మంథని ఎమ్మెల్యేగా గెలిపించాలి

నవతెలంగాణ-మల్హర్ రావు

పార్టీలకతీతంగా బహుజనులు అందరూ ఏకమై మంథనిలో బీసీ బిడ్డ పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కె యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లివెల్లి శంకర్ కోరారు.శనివారం మండలంలోని బీసీ సంఘం నాయకులతో కలిసి కొయ్యూరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వాసు కె యాదవ్, నల్లవెల్లి శంకర్‌లు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో 95 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బహుజన వర్గాల ప్రజలు ఉన్నప్పటికీ రాజ్యాధికారం మాత్రం (మంథని ఎమ్మెల్యే పదవి) అనేక ఏండ్లుగా అగ్రవర్ణాలు చేతుల్లోనే ఉందన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే గా బీసీలకు అవకాశం రావడమే అరుదుగా ఉన్న ప్రస్తుత తరుణంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మంథనిలో బీసీ బిడ్డ పుట్ట మధుకు మరోసారి మంథని ఎమ్మెల్యే అవకాశం ఇచ్చారని వారు గుర్తు చేశారు. ఈఎన్నికల్లో బీసీ బిడ్డ పుట్ట మధూకర్ ను మంథని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ ఇందారపు మల్లయ్య, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఇజ్జగిరి సాకేత్, జాతీయ బీసీ సంఘం ఇన్చార్జ్ విజయగిరి సమ్మయ్య, మల్హర్ మండల్ బీసీ సంఘం సీనియర్ నాయకులు అనిపెద్ది రాంబా బు చారి చంద్రమౌళి గౌడ్, కేశవ్ చారి తిరుపతి,ప్ర బ్రహ్మాచారి , పూసల రవి, మధు, వేల్పుల రవి, ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీలపై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, ఎంపిపి మలహల్ రావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఏ పల్లె, ఏవాడకు వెళ్లిన ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు.కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబును గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ప్రజల నుంచి విశేష ఆదరణ రావడంతో ఇక మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు విజయం తథ్యమే కాని భారీ మెజార్టీ కోసమే తాము పరితపిస్తుమన్నారు. పల్లెల్లో దుద్దిళ్లను గెలిపించాలని ఎక్కడికెళ్లినా జై కాంగ్రెస్ జై శ్రీధర్ బాబు నినాదాలతో హోరెత్తిస్తున్నారు.శనివారం మండలంలోని పెద్దతూండ్ల, రుద్రారం, తాడిచెర్ల, పాత రుద్రారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలందరికీ వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివద్ధే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలు, రైతులు, కూలీలు, విద్యార్థులు, కౌలురైతులు తదితరులకు ఆరు గ్యారెంటీలతో పాటు పలు డిక్లరేషన్లను అమలు చేయడం పక్కాగా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు భోగే మల్లయ్య చిగురు సదానందంలు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో.



మహదేవ్‌పూర్:

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శనివారం దళిత వార్డు లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పార్టీ అద్యక్షులు అక్బర్ ఖాన్ మాట్లాడుతూ మేనిఫెస్టో రూపకర్త ఏఐసీసీ కార్యదర్శి మంథని శ్రీధర్ బాబు రూపొందించిన మేనిఫెస్టో ను ప్రజలోకి తీసుకుపోవాలని ప్రతీ ఇంటికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చేరాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అద్యక్షులు మంగాయ్ లక్ష్మణ్, మాజీ ఎంపీపీ బందేల సత్తామ్మ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు లేతాకరి రాజబాబు- రమ్య వార్డు సభ్యులు లేతకరి కవిత మంగాయ్ సదువలి, మైనార్టీ ప్రధాన కార్యదర్శి జనీ, జిల్లా కార్యదర్శి మతిన్ సీనియర్ నాయకులు వామన్ రావు మాచర్ల సారయ్య శ్రీనివాస్ అనిల్, వరప్రసాద్ హైదర్ రాజ శేఖర్ అశోక్‌లు ఈకార్యక్రమములో పాల్గొన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మొదటి సారి వచ్చిన మండల పార్టీ అద్యక్షులు అక్బర్ ఖాన్‌ను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని శుక్రవారం రాత్రి యువనేత దుద్దిళ్ళ శ్రీను బాబు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తే మీ సేవకుడిలా పని చేస్తా: ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు



నవతెలంగాణ-మహాముత్తారం

నాలభైఏండ్లు కుటుంబ పాలనకు చేసిన బానిసత్వం వదిలి భవిష్యత్తు కోసం పునాదులు వేసుకోవాలని మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు అన్నారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా శనివారం మహాముత్తారం మండలం నిమ్మగుడెం, యత్నారం, సింగంపల్లి, రెడ్డిపల్లి, సింగారం, స్తంభంపల్లి (పి కే , రేగుల గూడెం, జిల్లపల్లి, మాదారం, వజినపల్లి, స్తంభం పల్లి పి పి, ములుగుపల్లి, పోలారం, ఉట్లపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారం చేస్తున్న ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంలో మహాముత్తారం మండలంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి బాటలువేశామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మారుమూల గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని, కనీసం రోడ్ల సౌకర్యం కూడా కల్పించలేని దుస్థితి ఉండేదన్నారు. తాను ఓడిపోయినా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ఆగలేదని, ప్రజల అవసరాలను గుర్తించి అభివద్ధి చేశామని అన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి, నాలుగేండ్లు అవకాశం వస్తే తాను చేసిన అభివృద్ధిపై ఆలోచన చేయాలన్నారు. ఐదేండ్లుఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏమీ చేయకుండానే మళ్లీ ఓట్ల కోసం గ్రామాలకు వస్తున్నారని, ఓట్లు వేస్తే మళ్లీ ఏం చేస్తారని ఈప్రాంత ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. . రానున్న ఎన్నికల్లో గొప్పగా ఆలోచన చేసి ఓటు వేయాలని, ఈసారి వేసే ఓటు మన బిడ్డల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేలా ఉండాలని పిలుపునిచ్చారు. నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అభివద్ధితో పాటు అనేక సేవలు అందించానని, మళ్లీ ఆదరించి ఆశీర్వదిస్తే మీ సేవకుడిలా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు, రైతుబంధు అధ్యక్షులు మార్కారాము గౌడ్, మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీ నాయక్, యూత్ అధ్యక్షులు జైపాల్ నాయక్, మాజీ జెడ్పిటిసి మందల రాజిరెడ్డి, మెండా వెంకటస్వామి, సర్పంచులు, ఎంపిటీసీలు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి బీఆర్ఎస్ సర్కారే భరోసా: మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

నవతెలంగాణ-మల్హర్ రావు

తొమ్మిదేండ్లు రాష్ట్రంలో పరిపాలన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి భరోసా ఇచ్చిందని, సీఎం కేసీఆర్ అంటేనే ప్రజలకు ధైర్యమని, పుట్ట మదును గెలిపి స్తేనే మంథని నియోజకవర్గం అభివద్ధి చెందుతుందని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని మున్సిపల్ పరిధిలోని నాలుగోవార్డులో వార్డు కౌన్సిలర్ కుర్ర లింగయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు.వార్డు పరిధి లోని లైన్ గడ్డ లో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి మంథని ఎమ్మెల్యేగా



పుట్ట మధూకర్ ను ఆశీర్వదించాలని కోరారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా తనే మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివద్ధి జరిగిందన్నారు. అంతేకాకుండా అనేక సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందించామని గుర్తు చేశారు.ఆనాడు ప్రభుత్వపథకాలతో పాటు ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తారని ఆమె తెలిపారు. మున్సిపాలిటి ఏర్పాటు తర్వాత పట్టణ ప్రజలకు ఉపాధి అవకాశాలు పోయాయని గొప్పగా ఆలోచన చేసి ఉపాధి మార్గాలు కల్పించామని, ఆకు విస్తర్లు తయారీతో మహిళలకు ఆర్థిక చేయూత అందించామని ఆమె తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూకర్ ఆదరించి ఆశీర్వదించాలని ఆమె కోరారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

2014 అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో కారు జోరు రోజు రోజుకు పెరిగి వార్ వన్ సైడ్‌లా కన్పిస్తోంది. మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి నిత్యం బారీగా చేరికలు జరుగుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిదులు శుక్రవారం రాత్రి గులాబీగూటికి చేరుతున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖామయని సర్వేలన్నీ చెప్తున్న క్రమంలో చేరికల పర్వం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అభ్యర్థత్వాన్ని బలపరుస్తూ ఆయన గెలుపే లక్ష్యంగా వందల సంఖ్యలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు గులాబీ దళంలో చేరుతున్నారు. మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలతో పాటు తూర్పు మండలాల్లో కారు దూసుకెళ్తుంటే హస్తం బేజారవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. గత నెల రోజుల క్రితం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ప్రజాఆశీర్వాద పాదయాత్ర విశేషస్పందన రాగా ఈ నెల 7న మంథనిలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ రాజకీయ సమీకరణాలను తారుమారు చేసింది. ముఖ్యమంత్రి చేసిన ఆసక్తికర మాటలు బహుజనుల్లో ఆలోచింప జేసింది. ఈ క్రమంలో బహుజనవర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా మహాదేవపూర్ గ్రామానికి చెందిన 100 మంది పెద్ద ఎత్తున యువకులు,మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, అంబటిపల్లి ఎంపీటీసీ, జయశ్రీ, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలో బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలపాక భిక్షపతి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేసిన గండ్ర వెంకటరమణారెడ్డిని మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుమలత భిక్షపతి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, నాయకులు సామల పాపిరెడ్డి, అశోక్ రెడ్డి తిరుపతి, కిషన్, నరేష్ శ్రీకాంత్, అంజి, అక్బర్, లింగారెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆరుగ్యారంటీలపై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామంలో సహకార బ్యాంకు చైర్మన్ మాజీ జడ్పీటీసీ చల్లా తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో ప్రజలకు తెలియజేస్తూ శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసం దర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు, రూ.రెండు లక్షల రుణమాఫీ.ప్రతి రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం, కళ్యాణ లక్ష్మి కింద రూ.లక్ష తులం బంగారం, 24 గంటలు ఉచిత కరెంటు, ప్రతి మండల కేం ద్రంలో ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్, ఇతర ప్రవేశపెట్టిన పథకాల గురించి వివ రించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆరుగ్యారంటీలపై అవగాహన

నవతెలంగాణ-మహాముత్తారం

కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయా ణం మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం అమలు చేస్తామని పక్కల సడవలి అన్నారు. శని వారం ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి వర్యులు మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో మహా ముత్తారం మండల సింగారం గ్రామ పంచాయతీలో గుత్తి కోయలతో సమా వేశమై వారికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల గురించి అవగాహన కల్పి ంచారు. ఈకార్యక్రమంలో ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు, సింగారం సర్పంచ్ మొక్క రాజేశ్వరి నరసయ్య, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మండల ప్రచార కమిటీ కన్వీనర్‌గా నాగరాజు నియామకం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మండల ప్రచార కమిటీ కన్వీనర్‌గా కాడర్ల నాగరాజును నియమి స్తున్నట్లు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలి పారు. తన మీద నమ్మకం తో మరోసారి ప్రచార కమిటీ కన్వీనర్ గా తన నియా మకానికి సహకరించిన దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీను బాబు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.



కార్తీక మాస ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లాలోని పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఈ నెల 26న నిర్వహించే కార్తీక మాస ఉత్సవాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ. భాగం లక్ష్మి ప్రసన్న, సిబ్బంది కుర్రెముల మోహన్ గౌడ్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో 70 కుటుంబాలు చేరిక

నవతెలంగాణ-గార్ల



పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ సమక్షంలో హనుమంతుని గుడి బజార్‌కు చెందిన వివిధ పార్టీలకు చెందిన 70 కుటుంబాలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, వడ్లమూడి దుర్గాప్రసాద్‌లు కాంగ్రెస్ పార్టీ జెండాలను కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపునకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. పార్టీలో చేరిన వారిలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నర్రా వీరేష్, ఉపాధ్యక్షులు కుంట లక్ష్మీనారాయణ, కార్యదర్శి శ్రీనివాస్ రావు, సభ్యులు కొండయ్య, అంజయ్య , శ్రీను, లక్ష్మి, రాంబాయి, ఉప్పలమ్మ, స్వరూప తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం : కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



నియోజకవర్గంతో పాటు జిల్లా, రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతోందని, అందుకే ఈ నెల 30న జరిగే శాసన సభ ఎన్నికల్లో చేతి గుర్తుకే ఓటు వేయాలని ఆ పార్టీ స్థానిక అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఓటర్లను కోరారు. శనివారం జనగామ మండలంలోని మరిగడి, చౌడారం, అడవికేశవాపూర్ గ్రామాలతో పాటు ఆయా గ్రామాల పరిధిలోని టాక్యాతండా, పెద్దతండా, అజ్మీరా తండా తదతర గిరిజన తండాల్లో అనుచరులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ పదేళ్ళ పాలనలో ప్రజలు అనేక కష్టాలు చవి చూశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే ఆ కష్టాలన్నీ తీరిపోతాయని, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. జనగామ నియోజకవర్గానికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని దిగుమతి చేశారని, ఆయనతో నియోజకవర్గానికి ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. ప్రజల నడుమ ఉంటున్న తనకు వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసునని, అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉన్నందున తననే భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, సిద్దెంకి సర్పంచ్ సుంకరి నిర్మల, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర కృష్ణస్వామి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని జయ, మాజీ ఎంపిపి ధర్మ గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసిలు మెరుగు బాలరాజు గౌడ్, సలేంద్రి మహేశ్వరి శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి దూడల సిద్దయ్య గౌడ్, కాముని శ్రీనివాస్, కట్ట కృష్ణ, మాజీ సర్పంచ్ తొట్టె అరుణ, బన్సీలాల్ తదతరులు పాల్గొన్నారు.

కొమ్మూరి గెలుపు కోరుతూ ప్రచారం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలో శనివారం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు కోరుతూ సతీమణి అరుణ రెడ్డి గడప గడపకు ర్యాలీగా తిరుగుకుంటూ ప్రచారం చేశారు. బచ్చన్నపేట చౌరస్తా నుండి దాదాపు మూడు, నాలుగు వార్డులు ఇంటింటికి గడపగడపకు మహిళలతో ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు ఉచిత పథకాలు మహిళలకు, యువతి యువతులకు,వృద్ధులకు ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పథకాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మ చారి, నల్లగొని పుష్ప బాలకృష్ణ, ఎంపీటీసీ మండల కన్వీనర్ అలువాల రాధా ఎల్లయ్య,మహిళామండలి అధ్యక్షురాలు వేణు వందన, బచ్చన్నపేట టౌన్ వైస్ ప్రెసిడెంట్ అల్వాల రమేష్, మండల కోశాధికారి దేవరకొండ రమేష్, ఫస్ట్ వార్డ్ మెంబర్ గోలి బుచ్చిరాజు, ఎండి గౌస్, దిడిగే రమేష్, రాగీరు సత్యనారాయణ,కవ్వం రాజిరెడ్డి, కంటెం కరుణాకర్, రామ్మోహన్ రెడ్డి, మోహిన్ రెడ్డి, సందెల రాములు, మిలాపురం సిద్ధులు, గంధమాల కిష్టయ్య, అవధూత శ్రీనివాస్, గంధమాల జంపయ్య, బావండ్లపెల్లి అంజయ్య, పందిపెల్లి నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

కొమ్మూరికి మద్దతుగా తీన్మార్ మల్లన్న టీం

జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి తీన్మార్ మల్లన్న టీం జనగాం జిల్లా కమిటీ పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని కలిసి టీం పక్షాన పూర్తి మద్దతు ఇచ్చిన అనంతరం, టీం జనగాం జిల్లా అధ్యక్షులు తుప్పతి శ్రీనివాస్ మాట్లాడుతూ కేసీఆర్ అరాచక పాలన పోవాలంటే కాంగ్రెస్‌కు అన్ని వర్గాలు పూర్తి మద్దతుగా నిలిచి ఓటు వేయాలని, ముఖ్యంగా యువతకు ఉద్యోగాల పేరుతో దగా చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు...ఈ కార్యక్రమంలో టీం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద దిలీప్,స్టేషన్ ఘనపూర్ ఇంచార్జ్ బాణాల రాజ్ కుమార్, పాలకుర్తి నియోజకవర్గ మండల అధ్యక్షులు.కసోజు బ్రహ్మచారి,గాడిపెళ్ళి యకన్న,మహేష్. జరుపల. ప్రధాన కా ర్యదర్శిలు శ్రీను చిర్ర, శ్రీదర్,మహబ్ పాషా, సందీప్, బుక్య వెంకన్న, సోమన్న, తిరుపతి,శ్రీను, విజయ్, ప్రవీణ్,శంకర్,రాజు, శ్రీశైలం, సాయి పాల్గొన్నారు.



శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలి

అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.వేణుగోపాల్

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యార్థులు చిన్ననాటి నుంచే పరిశోధన పై ఆసక్తి పెంచుకోవాలని శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలని మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర ఫిజిక్స్ విభాగం హెచ్‌ఓడి ఆర్.వేణుగోపాల్ అన్నారు. శనివారం మహబూబాబాద్‌లోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో విద్యార్థులకు నాస ప్రాజెక్టులో నిమగ్నమైన విద్యార్థిని విద్యార్థులు అందరికీ టీషర్ట్స్, నోట్ బుక్స్, పెన్ను, బ్యాడ్జి ఉన్న కిట్స్ అందించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడారు. వివిధ రంగాలలో విద్యార్థిని విద్యార్థులు ఇతోదికంగా కృషిచేసి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా భారతదేశ కీర్తిని విస్తరింప చేయాలని ఆయన అభిలాషించారు. నాసా ప్రాజెక్ట్‌లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులను వారి సృజనాత్మకతను వెలికి తీసే విధంగా చైతన్య యాజమాన్యం చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ దాసరి మధు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే పిల్లల్లో శాస్త్రీయ, జాతీయ, దృక్పథాన్ని పెంపొందించడంలో శ్రీ చైతన్య స్కూల్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మేడం, డీజి ఎం చేతన్, కృష్ణారావు, డీన్ లక్ష్మీనారాయణ, నాసా ఇంచార్జ్ శివ కిషోర్, కాశి విశ్వనాథ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

పార్థివదేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రానికి చెందిన ఉప్పుల రమేష్ తండ్రి ఉప్పుల సోమయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం హైదరాబాద్‌లో మరణించగా మండల కేంద్రంలోని వారి స్వగృహానికి తీసుకురాగా శనివారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ ముఖ్య నాయకులు ఏల సుందర్ సోమయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింత యాదగిరి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగు ఐలుమల్లు, బీఆర్ఎస్ దళిత కమిటీ అధ్యక్షులు భాషిపాక యాదగిరి, వార్డు సభ్యులు ఉద్యమకారులు చింత పరుశురాములు, యువజన నాయకుడు ఉప్పుల పరుశురాములు, నాయకులు భాషిపాక పిచ్చయ్య, ఉప్పుల సోమయ్య, ఉప్పుల హరిచంద్రు, పాత్రికేయులు భాషిపాక ఎల్లేష్, భాషిపాక పరుశురాములు, జలుగం నరేష్ పాల్గొన్నారు.

టిఆర్ఎస్ పార్టీలో చేరిన యూత్

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని పెద్దబాయి తండా కు చెందిన యూత్ సభ్యులు మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ ఆధ్వర్యంలో శనివారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ లీడర్ల పాట్లు..!

- ప్రచారానికి జనాన్ని పిలిస్తే ఒక బాధ, పిలవకపోతే మరో బాధ
- కొద్దిసేపటికే డబ్బులు వస్తుండడంతో జనం ఆసక్తి
- పైసల వ్యవహారమంతా ఇంచార్జుల చేతుల్లోనే...
- తమ చేతి నుంచి డబ్బు పెట్టాల్సి వస్తోందని స్థానిక నేతల ఆవేదన

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 12రోజుల గడువు మాత్రమే ఉంది. దీంతో ప్రతీ కార్యక్రమాన్ని గొప్పగా చేస్తున్నాయి. పోటీలో వివిధ పార్టీల అభ్యర్థులు, చాలా మంది స్వతంత్రులు ఉన్నప్పటికీ ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే తీవ్రమైన పోటీ నెలకొంది. ఎన్నికల షెడ్యూల్ ప్రారంభం నుంచి సమావేశాలు, సభలు నిత్యం నిర్వహిస్తూ ప్రజలలో ఉంటున్నారు. ఆయా పార్టీలు సమావేశాలు నిర్వహిస్తే అనుకున్న స్థాయిలో హంగామా కనబడకపోవడంతో సామాన్య ప్రజానీకాన్ని, యువతను సమీకరిస్తున్న క్రమంలో పక్కన గ్రామాల్లో, కాలనీల్లో జనం పెద్ద సంఖ్యలో వస్తున్నారు.

జనసమీకరణతోనే నేతల కష్టాలు...

సమావేశాలు నిర్వహణ వరకు బాగానే ఉన్నా, అసలు సమస్య మాత్రం జన సమీకరణతోనే ఏ కార్యక్రమం చేయాలన్న సుమారు రూ.200 నుంచి 500 వరకు ఇస్తున్నారు. ఒక్కో పార్టీ ఆయా కార్యక్రమాల మేరకు జనాన్ని సమీకరిస్తున్నాయి. ఇంతే మంది కావాలని కూడా చెబుతున్నా, పిలిచిన జనాల కంటే వద్దన్నా వినకుండా వస్తుండడంతో అందరికీ డబ్బులు చెల్లించలేక స్థానిక నాయకులు తలలు పట్టుకుంటున్నారు. వద్దని చెబితే 'ఏం రేపు మా ఓటు వద్దా' అని ప్రశ్నిస్తున్నారు. దీంతో అష్టకష్టాలు పడలేక అధిష్టానం నుంచి డబ్బులు తెప్పించుకోలేక నానాతిప్పలు పడుతున్నారు. ఒక్కోసారి స్థానిక నాయకులు జవాబుదారీగా ఉంటూ ఇచ్చిన మాటను వమ్ము చేస్తుండటంతో తీవ్ర విమర్శలు తలెత్తుతున్నాయి. ఈ తీరుతో కొందరు నాయకులు బాధ్యత తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారు.

కొందరికే కాసులు, మరికొందరికి కష్టాలు...

సాధారణంగా ఎన్నికలు అంటేనే రాజకీయ పార్టీల నాయకులకు పండగని చెప్పవచ్చు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో భిన్నంగా ఉన్నాయి. అన్ని పార్టీలకు స్థానికంగా బాధ్యతలు చూసేందుకు గుట్టు చప్పుడుగా ఉంటున్నారు. దీంతో ఆయా పార్టీల్లో కొంత మంది స్థానిక నేతలకు కాసుల వర్షం కురిపిస్తే, మరికొందరికి మాత్రం కష్టాలు ఎదురవుతున్నాయి. కొన్ని పార్టీల్లో కింది స్థాయి నాయకులు కలుపుకుపోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. కొందరూ నాయకులు మాత్రం జనాల పేరుతో ఈకొద్దిపాటి సమయంలోనే నాలుగు కాసులు వెనుకేసుకుంటున్న పరిస్థితి నెలకొందని చెప్పవచ్చు.

కేసీఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

- ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం
- మాజీ ఎంపీ హనుమంతరావు

నవతెలంగాణ-లింగాలఘనపురం



కెసిఆర్ అవినీతిపాలనకు చరమగీతం పాడాలని, కెసిఆర్ ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో ప్రజల సొమ్మును కొల్లగొట్టి దోచుకుని దాచుకున్నాడని మాజీ ఎంపీ హనుమంతరావు ఆరోపించారు. శనివారం మండలంలోని సిరిపురం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ప్రజాధనాన్ని ఇష్టం వచ్చినట్లుగా దుర్వినియోగం చేసి అవినీతి అక్రమాలకు పాల్పడిన కుటుంబ పాలనను అంతమొందించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని ప్రజలు ఎన్నికల్లో సోనియమ్మ రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇందిరను అధిక మెజార్టీతో గెలుపించాలని కోరారు. స్థానిక ప్రజానీకానికి ఆనాడు కాంగ్రెస్ పార్టీ హయాంలో అధికారంలో ఉన్నప్పుడు దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలలో పెద్దపీట వేసినట్లే రానున్న రోజులలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలకు అమలు చేస్తామని, సోనియా గాంధీ ప్రకటించిన ఆరుగ్యారెంటీలు గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాగానే అమలయ్యే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మండలంలోని మంథోనిగూడెం, మాణిక్యాపురం, జీడికల్, రామచంద్రగూడెం, కళ్లెం, ఈ కార్యక్రమంలో ఏఐసిసి అధికార ప్రతినిధి దాలిశర, మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, రాష్ట్ర నాయకులు నాగేష్, దీలిప్ రెడ్డి, జిల్లా బాబు, మల్లారెడ్డి, నాయకులు యువజన సంఘంఅధ్యక్షులు అనిల్, సంపత్, రమేష్, రాజు,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు మండల నాయకులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను మోసగిస్తున్న ప్రైవేటు వ్యాపారస్తులు

పట్టించుకోని మార్కెటింగ్ అధికారులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో మార్కెట్ జరుగకున్న దాని పరిధిలోని ప్రైవేట్ వ్యాపారస్తులు గ్రామాలలో రైతులను మోసగిస్తూ కంప్యూటర్ కాంటాలు కాకుండా వేరే కాంటల ద్వారా తూకం వేస్తూ రైతులను ఇబ్బందుల గురిచేస్తున్నారు ప్రభుత్వ మద్దతుధరకు తక్కువగా కొనుగోలు చేస్తూ రైతులను మోసగిస్తున్నారు, వరి కొనుగోలు సెంటర్లు ఏర్పాటు కాకుండా గత సంవత్సరం నవంబర్ నెలలో కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ ఈ సంవత్సరం కొనుగోలు సెంటర్లు ప్రారంభించకుండా ఉండడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులకు మొగ్గు చూపి తమ ధాన్యాన్ని తెగ నమ్ముకుంటున్నారు. ఆ ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కాకుండా తక్కువ ధరకు అమ్ముకోవడంతోపాటు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కంప్యూటర్ ద్వారా తూకం వేయకుండా ప్రైవేట్ వ్యాపారస్తులు వేరే కాంటాల ద్వారా ధాన్యాన్ని తూకం వేస్తూ రైతును నిండా మోసగిస్తున్నారు. దీనికి తోడు అధికారులు వారికి వత్తాసు పలకడంతో పాటు వారి మామూళ్లకు అలవాటు పడి పట్టించుకోవడంలేదని పలువురు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, కలెక్టర్ స్పందించి రైతులకు న్యాయం చేయాలని ప్రైవేట్ వ్యాపారస్తులను నివారించి ప్రభుత్వ కొనుగోలు సెంటర్ల ద్వారానే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఎన్నికల విధుల నిర్వహణను పకడ్బందీగా చేపడుతున్నాం

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎన్నికల విధులను పకడ్బందీగా చేపడుతున్నామని ఎన్నికలను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు కూడా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక విజ్ఞప్తి చేశారు. శనివారం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల విధుల నిర్వహణ తీరును జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ అదనపు కలెక్టర్ డేవిడ్‌లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పాత్రికేయలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నో పటిష్టంగా అమలు పరచడంలో సి విజిల్ యాప్‌ను వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల వ్యయ ఖర్చులపై అధికారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు రాలేని పరిస్థితుల్లో ఉన్న 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకునేందుకు 101 డోర్నకల్ నియోజకవర్గంలో 526 మంది, 102 మహబూబాబాద్ నియోజకవర్గంలో 471 మంది మొత్తంగా 997 మందికి అవకాశం కల్పించామన్నారు. ఈనెల 16వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఓటర్ సమాచార స్లిప్పులను పంపిణీ చేపట్టి నేరుగా ఓటర్లకే అందజేస్తున్నామని ఆ స్లిప్పులో ఫోటో ఉండదని కేవలం క్యూఆర్ కోడ్ ద్వారా సీరియల్ నెంబరు పోలింగ్ కేంద్రం నియోజకవర్గం పేరు తెలుస్తాయని తద్వారా ఓటు వేసుకోవడం సులభతరం అవుతుందన్నారు. ఓటు హక్కు ఉన్నట్లయితే ఓటర్ సమాచార స్లిప్పును తెచ్చుకొని 12 గుర్తింపు కార్డులలో ఏదైనా గుర్తింపు కార్డును ఒకదానిని తెచ్చుకొని ఓటు హక్కును వినియోగించుకోవచ్చు అన్నారు.ఓటర్ సమాచార స్లిప్పు కేవలం సమాచారం ఇచ్చేందుకేనని ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు కాదని తెలియచెప్పారు. ఓటర్ సమాచార స్లిప్పులతో పాటుగా సి విజిల్ యాప్ గైడ్‌ను కూడా అందిస్తున్నామని తెలియజేస్తూ సి విజిల్ యాప్ ద్వారా ప్రజలు స్పందించగలిగితే ఎన్నికలలో అక్రమాలకు తావు ఉండదని నియంత్రణలో ఉంచగలుగుతామని తెలియ చెప్పారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గంలో ఈనెల 23, 24, 25 తేదీలలో హెూమ్ ఓటింగ్ చేపడుతున్నట్లు తెలియజేశారు.హెూమ్ ఓటింగ్ పారదర్శకతను చాటుకునేందుకు జవాబుదారితనంగా పనిచేసేందుకు ప్రతి హెూమ్ ఓటింగ్ టీంలో ఇద్దరు అధికారులలో ఒకరు ప్రొసిడింగ్ ఆఫీసర్‌తో పాటు వారికి సహాయకారిగా మరొక అధికారి ఉంటారని, అదే విధంగా సెక్యూరిటీ కొరకు పోలీసు అధికారి, వీడియో గ్రాఫర్‌లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరంతా ఒక వాహనంలో ఇంటికి చేరుకొని హెూమ్ ఓటర్ తన ఓటు హక్కు వినియోగించుకునేలా పనిచేస్తారన్నారు.జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలలోని 348 లోకేషన్‌లలో 539 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అందులో 60శాతం వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని, 38 శాతం పోలింగ్ కేంద్రాల్లో బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తంగా 4508 సీసీ కెమెరాలు పోలింగ్ కేంద్రాలలో ఉంటాయన్నారు. నియోజకవర్గాల వారీగా 101 డోనకల్ నియోజకవర్గంలో 36 రూట్స్ 102 మహబూబాబాద్ నియోజకవర్గంలో 30 రూట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు ఏర్పాటు చేశామని వీల్ చైర్స్ అందుబాటులో ఉంచామని మరుగుదొడ్లు రన్నింగ్ వాటర్ సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్, త్రాగునీటి సౌకర్యంలు కల్పిస్తున్నామన్నారు. పట్టణాలలో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటంతో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం స్వీప్ విభిన్న ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని, తద్వారా యువత ఓటింగ్ పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రజలు నైతికంగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును నిర్భయంతరంగా వినియోగించుకోవాలన్నారు.



క్రీడా సామాగ్రి అందజేసిన సామాజిక వేత్త జితేందర్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ పాట్ గేమ్ (షాట్‌పుట్)లో విజయం సాధించి బంగారు పతకాన్ని సాధించిన గొల్లూరు సుధాకర్ కొడుకు సునీత్ కుమార్‌కు మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సామాజికవేత్త ఇమ్మడి జితేందర్ రెడ్డి స్పోర్ట్స్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడానికి తాను ఎప్పుడూ ముందుంటానని అన్నారు. అలాగే సునీత కుమార్ దేశ స్థాయిలో, ప్రపంచ స్థాయిలో మునుముందు ఎన్నో పథకాలు సాధించాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తుడుం యాదగిరి తుడుం రాజ్ కుమార్, తుడుం బాబు, గొల్లూర్ ఏలి దామెర రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు బచ్చన్నపేటకు తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-బచ్చన్నపేట

నేడు బచ్చన్నపేటకు తీన్మార్ మల్లన్న రానున్నారని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు తుప్పతి శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూతూ ఈరోజు సాయంత్రం 4 గంటలకు జనగాం చౌరస్తాలో కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ స్టార్ క్యాంపైనర్ తీన్మార్ మల్లన్న కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందనీ అతర్వాత సాయంత్రం 6 గంటలకు బచ్చన్నపేట మండల కేంద్రం చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఉంటుంది. పెద్ద సంఖ్యలో నాయకులు, అభిమానులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.



ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-గార్ల

రాజ్యాంగంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం జరిగిందని త్వరలో ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై బానోత్ వెంకన్న, ఎంపిడివో రవీందర్, ప్రభుత్వ వైద్య అధికారి రాజ్ కుమార్ జాదవ్, ప్రిన్సిపాల్ ఆర్ గోవింద రావులు అన్నారు.రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు శనివారం పట్టణంలో అధికారులు,ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు ఓటర్ల కు చైతన్యం కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో వారు మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కిషోర్, రజని, అధ్యాపకులు,ఉపాధ్యాయులు, ఓటర్లు, విద్యార్థులు ఉన్నారు.

మోసపూరిత హామీలు ఇస్తున్న బూర్జువా పార్టీలను ఓడించాలి

నవతెలంగాణ-గార్ల

అభివృద్ధి కోసమే పార్టీలు మారుతున్నామని చెప్పి ప్రజల్ని నమ్మిస్తూ మోసపూరిత హామిలు ఇస్తున్న బూర్జువా పార్టీలను అసెంబ్లీ ఎన్నికలలో చిత్తుగా ఓడించి, న్యూడెమోక్రసి పార్టీని గెలిపించాలని ఇల్లందు నియోజకవర్గ న్యూ డెమోక్రసీ ఎమ్మెల్యే అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ అన్నారు. న్యూడెమోక్రసి పార్టీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మండలంలోని గోపాలపురం,డాక్యతండా, వేదనాయకపురం, పోచారం, పినిరెడ్డిగూడెం, చిన్న కిష్టాపురం గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మోకాళ్ళ కృష్ణ మాట్లాడుతూ గతంలో గెలిచిన కోరం కనకయ్య,బానోత్ హరిప్రియాలు పార్టీలు మారారని కానీ ఇల్లందు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని టేకులపల్లి నుంచి గెలిచిన అభ్యర్థులు సీతారామ ప్రాజెక్టు కోసం ఏమి చేసి ఓట్లు అడుగుతున్నారో ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఎన్ డి ఎన్నికల మండల కన్వీనర్ జీ సక్రు, కో కన్వీనర్ గౌని భద్రయ్య, మద్దివంచ సర్పంచ్ కుసిని బాబురావు, నాయకులు వెంకన్న, మహేష్ కుమార్, సిహెచ్ గణేష్, మంగిలాల్, ఎం.మాన్య, గోళ్ళ మాధవరావు, ఎన్.కొండలరావు, గురువయ్య ఉపేందర్ పాల్గొన్నారు.

జనగామలో కాంగ్రెస్ గెలవడం ఖాయం

- జంగిడి విద్యానాథ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

తన పక్కన ఉండే వ్యక్తి ఓడిపోతున్నాడనే భయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రెండోసారి నియోజకవర్గంలో బహిరంగ సభలో పాల్గొన్నప్పటికీ ఈ నియోజకవర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని సీనియర్ నాయకులు జంగిడి విద్యానాథ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇలాంటి బహిరంగ సభలు 200 పెట్టుకున్న కూడా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు. 24 గంటలు తన పక్కనే ఉండే వ్యక్తి గెలవకపోతే రాష్ట్రంలో నా విలువ ఏముంటుందనే భయంతో సీఎం కేసీఆర్ రెండోసారి నియోజకవర్గంలో పర్యటించారనీ ఆయనఎద్దేవా చేశారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల పథకాలను ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారని ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై పూర్తి నమ్మకం ఉందన్నారు. పదేండ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా అందివ్వని అసమర్ధ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి బలంగా వినిపిస్తుంది

- ఏఐసీసీ స్పోక్ పర్సన్ దాలీ శర్మ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి బలంగా వినిపిస్తుందని, రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీయేనని ఏఐసీసీ స్పోక్ పర్సన్ దాలీ శర్మ ధీమా వ్యక్తం చేశారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరతో కలిసి మాట్లాడారు. మహిళలు కించపర్చితే రాజకీయంలోకి రాకుండా ఉంటారని ఆలోచిస్తున్నారని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కోవాలే తప్పా, వ్యక్తిగత విమర్శలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. స్థానికుడు ఇందిర కాదని, అసలు ఆయన ఎక్కడ పుట్టాడో కడియం, అఫిడవిట్‌లో చూపించినవన్నీ తప్పునీ ఆరోపించారు. దళితుడని ఏనాడైనా ఓటు అడిగావా.. అని సవాల్ విసిరారు. అక్రమ కేసులు పెట్టినంత మాత్రాన భయపడేది లేదన్నారు. తరిమే కొట్టే రోజులు కడియంకు దగ్గర పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అమృత రావు, జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి, ఎంపిటిసి దయాకర్, నాగరబోయిన శ్రీరాములు, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, తాటికొండ వెంకటేష్ యాదవ్, వసంత్ పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన నోడల్ ఆఫీసర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నోడల్ ఆఫీసర్ దేవరాజం సందర్శించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మహాదేవపూర్ ఎం పి హెచ్ డబ్ల్యు ఒకేషనల్ విద్యార్థులు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం మహదేపూర్‌లో ఓ జే టి ట్రైనింగ్ చేస్తున్న విద్యార్థులను ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ ఆఫీసర్ దేవ రాజం శనివారం కళాశాల ప్రిన్సిపాల్ నరసయ్య , అధ్యాపకులు ప్రసాద్, శ్వేత రమాదేవిలతో సందర్శించారు. నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. విద్యార్థులతో ట్రైనింగ్ చక్కగా నేర్చుకొనీ సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచనల సలహాలు చేయడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మహదేవ్పూర్ అధ్యాపకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పరీక్షలకు చాలా తక్కువ సమయం ఉన్నందున ప్రాక్టికల్స్ మరియు సిలబస్ సకాలంలో పూర్తిచేసుకుని రివిజన్ క్లాసులు బోధిస్తూ మంచి ఫలితాలతో కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్ సరిత సమ్మయ్య సదాశివ్ సదానందం రమేష్ సంధ్య శైలజ పిన్నయ్య పోచయ్య నాగలక్ష్మి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అబద్ధపు మాటలు నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ అబద్దపు మాటలు నమ్మి మోసపోవద్దని ఓయు జెఏసీ విద్యార్థి నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు.శనివారం మండలంలో కొయ్యూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బీఅర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఓయూ జేఏసి నాయకులు వేల్పుల కుమార్ మాట్లాడారు మంథని నియోజకవర్గంలో కొన్నేళ్లుగా కాంగ్రెస్ పాలించి ఏలాంటి అభివృద్ధి చేయలేనిదని విమర్శించారు.ఇప్పుడు జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజనవాధి,పేదప్రజల ఆశాజ్యోతి మంథని ముద్దు బిడ్డ ఐన బీఅర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా మధుకర్ అభివద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిచి కెసిఆర్ బహుమతిగా అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు వల్లెంకుంట బీ అర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-వెంకటాపురం

భద్రాచలం నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని పాత్రపురం పంచాయతీ మంగవాయికాలనీలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జోన్ కన్వీనర్ కట్ల నరసింహచారి మాట్లాడుతూ. సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య ను అసెంబ్లీకి పంపితే గిరిజన సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో శాఖ సభ్యులు నరేష్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

కిడ్నీ సంబంధిత వ్యాధితో నిరుపేద మహిళ..

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది ఓ నిరుపేద మహిళ. కూలి పనికి వెళ్తే గాని పూట గడవని పరిస్థితి వారి కుటుం బీకులది. వివాహమై ఇద్దరు పిల్లలతో భర్తతో కలిసి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆ మహిళకు కిడ్నీ వ్యాధి తలెత్తడంతో నరక యాతన అనుభవిస్తుంది. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన ముద్రకోల రాజయ్య కుమార్తె గౌరక్క గత కొన్ని నెలలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. చికిత్స చేసుకునేందుకు స్తోమత లేక ఆ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వరంగల్‌లో చికిత్స పొందుతున్న ఆమెను హైదరాబాద్ తరలించి మెరుగైన చికిత్స అందిస్తేనే ఆరోగ్యం కుదురు పడుతుందని వైద్యులు వెల్లడించారు. వైద్య ఖర్చులకు సుమారు రూ.పది లక్షల పైచిలుకు ఖర్చవుతుందని వైద్యులు వెల్లడించగా దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబ సభ్యులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దాతలు మానవతావాదులు ఎవరైనా ముందుకు వచ్చి ఆర్థికంగా చేయూతనందించాలని వారు వేడుకుంటున్నారు. కాగా బాధితురాలికి భర్తతోపాటు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. ఆర్థికసాయం చేయాలనుకున్న వారు: 8790160174 మొబైల్‌నెంబర్‌కు పంపించాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

అందరికీ తెలిసిన అక్క.. అన్యాయంపై గెలుపే సీతక్క..





రెండవ విడత ప్రచారంలో ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

అసెంబ్లీ ఎన్నికలు పోలింగ్ తేదీ సమీపిస్తున్న క్రమంలో రాజకీయాలు అమాంతం వేడెక్కుతున్నాయి. మండలంలో ఎమ్మెల్యే సీతక్క శనివారం పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటన ప్రచారం నిర్వహించారు. ములుగు నియోజకవర్గము నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా రెండవసారి పోటీపడుతున్న ఎమ్మెల్యే సీతక్క గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతోంది. వాస్తవంగా సీతక్క పేరు తెలియని వాళ్ళు ఉండరు. స్కూలు పిల్లగాని కానుంచి అమెరికా అగ్రరాజ్యాల వరకు వరల్డ్ బుక్ ఆఫ్ మ్యాగజన్లో చోటు ఫోటో సంపాదించిన ఘనత సీతక్కకి దక్కుతుంది. కరొన సమయంలో ఆమె అందించిన సేవలకు వరల్డ్ బుక్ ఆఫ్ మ్యాగజైన్లో చోటు లభించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మాజీమంత్రి చందూలాలు పై 23 వేల ఓట్లపై చిలుకు తో విజయం సాధించిన సీతక్క ఈసారి సాధారణ అభ్యర్థిపై 50 వేల పైచిలుకు మెజారిటీ సాధించాలన్నది లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కుతున్నాయి. గత ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ హవా తగ్గకపోగా ప్రభంజనం వీచింది అంతటి ప్రపంచం లోనే అనూహ్యమైన మెజారిటీతో విజయం సాధించిన సీతక్క ఈసారి రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పై వ్యతిరేక ప్రజా పవనాలు వీస్తున్న తరుణంలో మెజారిటీ రికార్డ్ స్థాయిలో ఉండాలన్నదే లక్ష్యంగా పోరాటం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రికార్డు మెజారిటీతో ఉన్న అక్కకు బెస్ట్ పోర్ట్ పోలియో వస్తుంది ఆదశ లో సిద్దిపేట సిరిసిల్ల గజ్వేల్ లను తలదన్నే విధంగా ములుగు జిల్లా అభివద్ధి కావడం ఖాయం అంటుంది సీతక్క..

నాయకుల ఎత్తులను చిత్తు చేస్తున్న కాంగ్రెస్

ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా దిగుమతి నాయకులు చేస్తున్న కుటిల ప్రయత్నాలను ఎక్కడికక్కడ కాంగ్రెస్ వర్గాలు తిప్పికొడుతున్నాయి. నాయకులు దొంగచాటుగా పంపిణీకి సిద్ధం చేసిన క్రీడా కిట్లను కుట్టు మిషన్లను ఇప్పటికే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఏ గ్రామంలో చీమ చీటుక్కుమన్న కాంగ్రెస్ శ్రేణులు అదే తీరులో స్పందిస్తున్నారు. ఎక్కడ తగ్గేదేలే అన్నట్టుగా కాంగ్రెస్ సైనికులు ఇతర పార్టీ నాయకుల ప్రలోభాలను తాఇలాలను కుటిల ప్రయత్నాలను తుత్తునియ్యలు చేస్తూ వీరోచతంగా ముందుకు సాగుతున్నారు.

వలస నాయకులు ఎన్నికల వరకే పరిమితం

ఎన్నికలు లక్ష్యంగా ములుగు నియోజకవర్గానికి వలస వచ్చిన నాయకులు ఎన్నికల వరకే పరిమితం అవుతారని ఆ తర్వాత ఎవరు కంటికి కనబడరని సీతక్క అన్నారు. ఈ గ్రామంలో ఎక్కడ ఆపద వచ్చినఉప్పెన వచ్చిన ఉపద్రవం వచ్చిన పిలిచినా పిలువకపోయినా వెంటనే వచ్చి మీ ముందుండేది సీతక్క మాత్రమేనని అన్నారు. కరోనా సమయంలో ఈవర్షాకాలం వరదల సమయంలో ఈ వలస నాయకులు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఆపదలో ఉన్నప్పుడు ఆదుకొని వారికి ఇప్పుడు ఏ అర్హతతో వస్తున్నారు ప్రజలే అర్థం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే వలస నాయకుల ఎత్తులు చిత్తవుతున్నాయని ఇకముందు కూడా వలస నాయకుల ఆటలు సాగవని అన్నారు. దిగుమతి నాయకులు ఓట్ల తెల్లారి ఎగుమతి అయిపోతారని మళ్లీ ప్రజల వద్ద సీతక్కే ఉంటుంది . బారసాలకు నామకరణానికి పెళ్లికి పేరంటానికి చావుకు తద్దినానికి ఏ నాయకుడు రాడని సీతక్క మాత్రం ఎక్కడ ఏ కార్యం జరిగిన తను హాజరై ఆ కుటుంబ సభ్యులను స్థానిక ప్రజలను పరామర్శించి క్షేమ సమాచారం తెలుసుకొని అవసరాలను రాసుకొని పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తుందని ప్రజలు అంటున్నారు.వలస నాయకులు పారిపోక తప్పదని రేపు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఏటూర్ నాగారంలో గత కొంతకాలం నుంచి తీష్ట వేసిన వ్యక్తి హైదరాబాద్ తన సొంత గుటికి పరిగెత్తుతాడని అన్నారు. సమస్యలన్నింటినీ కాలమే పరిష్కరిస్తుందని ప్రజలు మాత్రం విజయాన్ని అందిస్తారని అన్నారు.

ఓటు ద్వారానే ప్రజాస్వామ్య పరిరక్షణ: ప్రభుత్వ పరీక్షల అధికారి మందల రవీందర్ రెడ్డి

శాంతియుతంగా ఎన్నికల నిర్వహణ జరగాలి: డీఎస్పీ రాములు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని , ప్రజాస్వామ్య పరిరక్షణలో పౌరులందరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా ప్రభుత్వ పరీక్షల అధికారి మందల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు బాలశౌ రెడ్డి అధ్యక్షతన , సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రాంధన్ , హేమ లత పర్యవేక్షణలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన మాక్ పోలింగ్ నిర్వహణ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ రాములతో కలిసి మందల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... నేటి ఆధునిక యుగంలో పౌరులందరూ సమస్యల పట్ల సామాజిక మాధ్యమాలలో మాత్రమే స్పందిస్తూ ఓటు హక్కు వినియోగించుకోవడం అనే సామాజిక బాధ్యతను విస్మరిస్తున్నారని ఆ బాధ్యతను విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు , కుటుంబ సభ్యులకు గుర్తు చేసి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగిం చుకునేలా చూడాలని కోరారు. భూపాలపల్లి డిఎస్పి ఏ రాములు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది రాజ్యాంగం పౌరులకు కల్పించిన గొప్ప వరం అని అన్నారు. ఓటు అనే ఆయుధంతో మన భవిష్యత్తును మార్చుకోవచ్చని ప్రలోభాలకు లొంగని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ తీరును ప్రదర్శించిన జంగేడు ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయ బందాన్ని డిఎస్పి అభినందించారు.



ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టో రియల్ అధికారులు కిషన్ రావు, రాజగోపాల్ , అకాడమిక్ మానిటరింగ్ అధికారి లక్ష్మణ్ మరియు ఉపాధ్యాయులు హనీఫ్ ,రవీందర్ ,బాబురావు రమణారెడ్డి ,వాణ ,రమాదేవి, సర్దార్‌సింగ్, వెంకటేశ్వర్లు, రేగూరి సుభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఎన్నికలలో ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం: ప్రజా సంఘాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్రంలో నిరంకుశ, ప్రజా వ్యతిరేక దోపిడీ పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ను వ్యతిరేకిద్దాంబీ దేశ రాజ్యాంగాన్ని కాల రాస్తూ, విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీ పార్టీని అడ్డుకుందాం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పాలకులకు గుణపాఠం చెప్పే విధంగా ఓటును వాడుకుందామని ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్,పీక కిరణ్ లు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా లక్షలాది ప్రజల ప్రజాస్వామిక పోరాటం ద్వారా ఏర్పడిన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను కాలరాసి, నిరంకుశ పాలనతో, ఆవినీతితో ప్రజల వనరులను దోపిడీ చేస్తూ, విద్యార్థులను, నిరుద్యోగ యువతను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీని రాష్ట్ర పౌరులు గట్టిగా వ్యతిరేకించాలన్నారు.ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలంటే ప్రజలు పాలకులకు గుణపాఠం చెప్పే విధంగా ఈ ఎన్నికలలో తమ ఓటును వాడుకోవాలని కోరారు.. ఉద్యమాల గడ్డ అయిన తెలంగాణలో ప్రజలందరూ కూడా ప్రశ్నించే గుణాన్ని, నిలదీసే ధైర్యాన్ని మరింత పెంపొందించుకోవాలని, అప్పుడే ప్రజాస్వామ్యాన్ని, ప్రజల ప్రయోజనాలను కాపాడుకోగలమని తమ నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక సమ్మయ్య. లింగమల్ల సడవల్లి రావు. మారుపెల్లి మల్లేష్. వావిలాల లక్ష్మణ్. సల్లగురుగుల సంజీవ్. తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

స్థానిక మున్సిపల్ కార్యాలయం లో జిల్లా మున్సిపల్ ఉద్యోగుల సంఘ నూతన కార్యవర్గం ఎన్నుకొనుటకు ఎన్నికలు శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మున్సిపల్ ఉద్యోగుల సంఘం భూపాలపల్లి శాఖ అధ్యక్షులు: దుగ్గేన స్వామి, ఉపాధ్యక్షులు: బండి శ్రీనివాస్ కార్యదర్శి:, వేల్పుల భాస్కం, సహాయ కార్యదర్శి: రాసురి శ్రీనివాస్ కోశాధికారి, వీర్నేని ప్రత్యూష కార్యనిర్వహక సభ్యులు: జాటోత్ కల్ రామ్, చిన్నెపల్లి శ్రీనివాస్, బరిగెల విక్రమ్ భుపెల్లి నారాయణ మేకల కుమారస్వామి ఎం.డి.కరీముల్లా ఖాన్ పాగే రాజశేఖర్‌లు ఎన్నికయ్యారు.ఇట్టి ఎన్నికలు టీఎన్‌జీవోస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు, బి.రవి, కార్యదర్శి దశరథ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

హెల్త్‌వెల్‌నెస్ సెంటర్‌ను సందర్శించిన డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలిమెల మండలం హెల్త్ వెల్నెస్ సెంటర్‌ను భుపాల్ పల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.హెచ్.మధుసూధన్ అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమక్షం లో సందర్శించారు. పలిమెల గ్రామాన్ని సందర్శించి మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈసందర్భంగా తగు సూచనలు చేశారు. ఈకార్యకక్రమంలో వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం నవంబర్ 19, 2023 www.navatelangana.com

బాలల రక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ-రాయపర్తి



బాలల రక్షణ అందరి బాధ్యత అని సఖి కేంద్రం లీగర్ కౌన్సిలర్ శోభారాణి, జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి అన్నారు. శనివారం మండలంలోని పెర్కవేడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో భేటీ బచావో-భేటీపడవో కార్యక్రమంలో భాగంగా బాలల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి కోసం ప్రత్యేకంగా రుపొందించిన చట్టాలు, పథకాలను, పర్యవేక్షిస్తే అమలు చేయనున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో బాలికలు, మహిళలు 181 ఉమెన్ హెల్ప్‌లైన్‌ను గానీ, 100ను గానీ సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనం కోసమే దాస్యం విజయం సాధించాలి : కుడా చైర్మన్

నవతెలంగాణ-హన్మకొండ



జనం కోసమే మనం అనే నాయకుడు వినయ్ అన్న అని, భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ 7 వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆయన బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రూ.5 వేల కోట్లతో నియోజకవర్గంలో సిసి రోడ్లు డ్రైనేజీలు మౌలిక వసతులు కల్పనకు కృషి చేశారని వివరించారు. నగరాన్ని ఐటి హబ్ గా ఎడ్యుకేషనల్ హబ్ గా కల్చరల్ హబ్ గా హెల్త్ హబ్ గా మార్చడంలో విశేషంగా కషి చేశారని అన్నారు. అన్నివర్గాలకు అండగా నిలిచిన నాయకుడు వినయ్ అన్న అని తెలిపారు. ప్రచారంలో స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, ఇంచార్జ్ కిరణ్, మధు, చారి, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

● వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇసంపెల్లి జోనా



నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇసంపెల్లి జోనా పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ అవగాహన సదస్సు భాగంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కమీషనర్ ఆధ్వర్యంలో ఫిరంగిగడ్డ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, మున్సిపల్, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్లు,రిసోర్స్ పర్సన్ లతో ఓటు హక్కు నినాదంపై ర్యాలీ తీసి మానవహారంలో భాగంగా ఓటర్ ప్రతిజ్ఞచేయడంజరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ జోనా మాట్లాడుతూ ఓటర్లు తమకు ఇష్టమైన నాయకున్ని స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు తలగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లు నాయకుల వద్ద నుండి ఎలాంటి ప్రలోభాలకు గురి చేసే మద్యమం డబ్బులు ఆశించకుండా తమ ఓటు హక్కు ఒక ఆయుధంగా మార్చుకొని ప్రజల సంక్షేమం కోసం పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రంగయ్య, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాపాక సదానందం, ఎన్‌సిసి క్యాండిడేట్ కమాండర్ మంజురెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, మున్సిపల్ అధికారులు అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, రిసోర్స్‌పర్సన్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కార్పోరేటర్ తూర్పాటి దంపతులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన, మాజీ జెడ్పిటిసి తూర్పాటి సారయ్య శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాదులో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సులోచన సారయ్య దంపతులకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు దాల్వి, పిసిసి ఉపాధ్యక్షురాలు బంద్రు శోభారాణి, వరంగల్ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి దొమ్మటి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు. రెండుసార్లు బీఆర్‌ఎస్ పార్టీ తరఫున కార్పోరేటర్ గా ఎన్నికైన తూర్పాటి సులోచన సారయ్య దంపతులు నిన్న మొన్నటి వరకు బీఆర్‌ఎస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో 14వ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని ఊకల్, జేతురాం తండా కు చెందిన పలువురు కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు బీఆర్‌ఎస్ పార్టీలో శనివారం ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్‌రావు ఆధ్వర్యంలో చేరారు. అనంతరం గోపాల్ రావు మాట్లాడుతూ పార్టీ లకతీతంగా ప్రజాసేవ చేసిన నేత ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాయపర్తి మండల ప్రజలకు ఎల్లవేళలా ఎర్రబెల్లి అండగా ఉంటాడని తెలిపారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్‌తో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వివరించారు. ప్రజల ఆశీర్వాదం ఎర్రబెల్లికి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, జెడ్పీటీసీ రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ అభివద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రాయపర్తి పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఉండటి సతీష్, సదా శ్రీను, రావుల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలో బీఆర్‌ఎస్ కు వరుస షాకులు తగులుతున్నాయి, పార్టీలో వివిధ పదవుల్లో కొనసాగిన నేతలు ఒక్కొక్కరుగా పార్టీనీ విడి పోతున్నారు. తాజాగా మండలంలో ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్‌ఎస్ నాయకులు అబ్బనపురం నరసింహచారి ఆయన అనుచరులతో గులాబీకి గుడ్ బై చెప్పారు. శనివారం నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువగప్పి సాధారణంగా ఆహ్వానించారు.

మండల సభకు సర్పంచ్‌ల గైర్హాజర్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ బాదావత్ విజేందర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఈగల భారతి అధ్యక్షతన శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎటువంటి తీర్మానాలు లేకుండానే సభను ముగించారు. ఈ సమావేశానికి మండలంలోని 31 గ్రామాలను ముందు వరుసలో ఉండి అభివద్ధి పదంలో గ్రామాన్ని నడిపించే ప్రథమ పౌరులు అనే సర్పంచ్లు గైరాజర్ కాగా లింగపురం తప్పెట రమేష్ హాజరు కావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈగల భారతి,ఏ.ఈ మంగీలాల్,ఏపీఓ అరుణ, ఏపీఎం ఈశ్వరయ్య వర్క్ ఇన్స్పెక్టర్ రఘు, అంగన్వాడి సూపర్వైజర్ మంజుల, పశు వైద్యాధికారి మాంజిలాల్, మండల్ కోఆప్షన్ గఫర్, ఎంపీటీసీలు, సర్పంచ్ తప్పెట రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ పరిరక్షణకు దేశవ్యాప్త ఉద్యమం



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉపాధిహామీ పరిరక్షణ కోసం దేశ వ్యాప్త ఉద్యమం కొనసాగిస్తామని బీజేపీ హఠావో నరెగే బచావో నినాదంతో డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. శనివారం సీతంపేటలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలైన హక్కుదారులతో పనివద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం ముందు ఉపాధికూలీలతో డీబీఎఫ్ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కోట్లాది మంది కూలీల ఆకలితీరుస్తున్న జాతీ య గ్రామీణఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేసెందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి నరేగా సంఘర్ష్ మోర్చా ఆధ్వర్యంలో ఉపాధిహామీ పరిరక్షణకు బిజెపి హఠావో...నరేగా బచావో ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, డిసెంబరు 4న నిర్వహించే ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులను తగ్గించడంతో కూలీలకు పని దొరకడం లేదన్నారు. చేసిన పనికి 15రోజుల్లో వేతనాలు చెల్లించకుండా చట్టాన్ని ప్రభుత్వం ఉల్లంఘిస్తుందన్నారు. రోజుకు రెండుసార్లు ఆన్‌లైన్ హాజరు పేరుతో అమలుచేస్తున్న నేషనల్ మోబైల్ మానిటరింగ్ సిస్టంను ఉపసంహారించుకొవాలన్నారు.పని కల్పించని కూలీలకు నిరుద్యోగ భతి చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాలకు ఉపాధి హామీ కార్డులు వున్నాయని, ఇందులో 1.1144 కోట్ల మంది కూలీలు వున్నారన్నారు. 35.28 యాక్టివ్ కుటుంబాలు కాగా 60.77 లక్షల మంది యాక్టివ్ కూలీలు వున్నారన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి చట్టానికి విరుద్ధంగా 32479 కుటుంబాల జాబ్ కార్డులను తోలగించారని, మొత్తం తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం 5 లక్షల జాబ్ కార్డులను హక్కుదారులకు సమాచారం ఇవ్వకుండానే తొలగించారన్నారు. రాష్ట్రంలో ఈఆర్థిక సంవత్సరంలో మొత్తం 14790 కుటుంబాలకు మాత్రమే 100రోజులు పని దినాలు కల్పించగా ఎస్సీలకు 3179, ఎస్టీలకు4257, మహిళలకు కేవలం 7354 మందికి మాత్రమే వంద రోజుల పని దినాలు కల్పించారని అన్నారు. పనివద్ద చట్టం ప్రకారం నీడ,మంచి నీరు కల్పించకపొవడంతో కూలీలు వడదెబ్బకు గురవుతున్నారని అన్నారు. పనివద్ద ప్రథమ చికిత్సకు మందులు అందుబాటులో లేవన్నారు. కూలీలకు భీమా సౌకర్యం కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి బడ్జెట్‌లో నిధుల కోత పెట్టకుండా పని హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. పనిదినాలను 100 నుండి 200 రోజులకు, మహిళ కూలీలకు 300 రోజులకు పెంచాలన్నారు. కనీస వేతనం రూ.800లకు పెంచాలన్నారు. ఉపాధి హామీ పని హక్కులను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా జరిగే ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ నెలలో జరిగే ఎన్నికలలో ఉపాధి హామీ పరిరక్షణకు రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిపెస్టోలలో హామీలు ఇవ్వకపోవడం చాల బాధకరమన్నారు. కూలీల హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,డీబీఎఫ్ నాయకులు బౌతు రాధ, భాగ్య, రమేష్, లత, శ్రీలత, లచ్చమ్మ, కనకమ్మ,రాజు, మల్లయ్య, చంద్రయ్య, శేఖర్, శశికళ, రాణి, శ్రీనివాస్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

అరూరికి అండగా నిలుద్దాం... అభివృద్ధిని సాధిద్దాం

● మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నకు అండగా నిలిచి మన అమూల్యమైన ఓటు వేసి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించి అభివద్ధిని సాధించుకోవాలని మున్సిపాలిటీ చైర్ పర్సన్ అరుణ భాస్కర్ అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 206 బూతులో మున్సిపల్ 9వ డివిజన్ కౌన్సిలర్ మంచాల రామకష్ణ ఆధ్వర్యంలో డివిజన్లో చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా చైర్పర్సన్ అరుణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు ఏ విధమైన అభివద్ధి జరిగిందో మరి తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత ఉద్యమ పార్టీ నుండి రాజకీయ పార్టీ గా అవతరించిన తర్వాత ఈ పది సంవత్సరాలలో ఏ విధమైన అభివద్ధి జరిగిందో మీ కళ్ళ ముందు కొట్టొచ్చినట్టు కనబడుతున్నదని ప్రతి గడపకు ఏదో ఒక రూపకంగా సంక్షేమ పథకం అందించిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే ఆరు రమేష్ లకే దక్కుతుందని ఆమె అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో సమానంగా అభివద్ధి కూడా జరిగిందని తెలియపరిచారు. ఈ అసెంబ్లీ ఎన్నికలలో విడుదల చేసిన నూతన మేనిఫెస్టోపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో అభివద్ధి ప్రదాత అయినా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ఆరూరి రమేష్ అన్న కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిలువేరు కుమారస్వామి యాదవ్, కందుకూల నరసయ్య, గోధుమల మధుసూదన్, చందు సాయిలు, దీకొండ యుగేందర్, శ్రీనివాస్, పోరాల రవీందర్, నాయకులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





అధిక మెజార్టీతో ఆరూరిని గెలిపిద్దాం....

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్‌కు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించి అభివద్ధికి బాటలు వేసుకుందామని వర్ధన్నపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణంలోని 11వ డివిజన్‌లోవార్డుకౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారం లో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గుర్తు చేస్తూ, నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో అందబోయే సంక్షేమ పథకాలను వివరిస్తు వారి అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సిలువేర్ కుమారస్వామి, ఆల్లమ్నేని మోహన్ రావు'మడిషెట్టి లక్ష్మణ్, సిలివేరు రాజు అధ్యక్షులు తోట శ్రీనివాస్ పులి సత్యనారాయణ, బొంపెల్లి వెంకటేశ్వర రావు, వెంకట్ రెడ్డి 'రామగిరి ప్రశాంత్' మైసా వీరేందర్, ఎడ్ల మల్లికార్జున్, మహమ్మద్ సొహెల్, బండి సంతోష్,పొడిషెట్టి రవిచంద్ర, ఆకుల కమలాకర్,వెంకటేష్, యాకుబ్ పాష,తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఈవీఎంల రెండవ ర్యాండమైజేషన్ పూర్తి



నవతెలంగాణ-వర్ధన్నపేట

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 30 న నిర్వహించ నున్న నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు మేరకు శనివారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హలుల్లో పొలిటికల్ పార్టీల తో రెండవ ఈవీఎంల ర్యాండమైజేషన్ చేయడం జరిగింది. ఈ రాండమేశన్ లో సాధారణ ఎన్నిల పరిశీలకులు షణ్ముగ రాజన్, వర్ధన్నపేట ఆర్వో , అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వాకడే, పొలిటికల్ పార్టీలప్రతినిధుల అధ్వర్యంలో రెండవ ఇవియం రాండమైజేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం ఆర్వో అశ్వినితానాజివాకడె మాట్లాడుతూ 107 వర్ధన్నపేట్ నియోజక వర్గంలో 278 పోలింగ్ బూత్ లకు గాను 347 ఇవియం లను ఆలాట్ చేయడం జరిగిందిని, మిగతావి రిజర్వ్ లో ఉన్నాయని అన్నారు. నియోజకవర్గం పరిధిలో పొలిటికల్ పార్టీల నామినేషన్ విత్ డ్రా అనంతరం 14 పొలిటికల్ పార్టీలు ఎన్నికల బరిలో ఉన్నాయని వారు అన్నారు.

మొదటి రాండమైజేషన్‌లో కేటాయించిన ఈవీఎం, వివి ప్యాట్స్ ను పొలిటికల్ పార్టీల సమక్షంలో రెండవ రాండమైజేషన్ చేసి పోలింగ్ కేంద్రాలకు అలాట్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎన్నికల వ్యయం పరిశీలకులు మరియు జడ్పీ సీఈవో రాంరెడ్డి, వర్ధన్నపేట ఏ ఆర్ ఓ విజయ్ సాగర్, ఏఆర్వో హసన్ పర్తి ప్రసాద్, పొలిటికల్ పార్టీల ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

చర్చలు, తీర్మానాలు లేకుండా మండల సభ



నవతెలంగాణ-పర్వతగిరి

ఎటువంటి చర్చ, తీర్మానాలు లేకుండా పర్వతగిరి మండల సర్వసభ్య సమావేశం జరిగింది.పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ లునావత్ కమల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ప్రస్తుతం రాష్ట్రం లో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి చర్చలు, తీర్మానాలు లేకుండా ముగించినట్లు ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశం లో అధికారులు తమ శాఖల నివేదికలను ప్రజా ప్రతినిధుల ముందు ఉంచారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఎంపీటీసీలు బొట్ల మహేంద్ర, మట్టపల్లి లావణ్య, భూక్య భాస్కర్ సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధే బీఆర్‌ఎస్ ఏజెండా

నవతెలంగాణ-చెన్నారావుపేట

అభివృద్ధే బిఆర్ఎస్ ఏజెండా అని మండల కన్వీనర్ కంది కష్ణారెడ్డి, మండల యూత్ కన్వీనర్ కంది కష్ణ చైతన్య రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కూరకాయల వ్యాపారస్తులతో కలిసి బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, మార్కెట్ కమిటీ మెంబర్ మాదాసి కుమార్ స్వామి, వార్డ్ మెంబర్ గుడిశాల సురేందర్, గ్రామ ఇన్చార్జి కుసుమ నరేందర్, నర్సింగరావు, చిర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

19న జేఎన్‌ఎస్‌లో క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-హనుమకొండ

స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఉత్సాహవంతమైన యువ ఓటర్స్ కు 19న ఆదివారం జేఎన్ఎస్‌లో క్రికెట్ మ్యాచ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి సిక్త పట్నాయక్ శనివారం తెలిపారు.ఓటు హక్కు ప్రాధాన్యత గురించి యువతకు అవగాహన కల్పించే స్వీప్ కార్యక్రమంలో భాగంగా వరంగల్, హనుమకొండ జిల్లాల క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ను ఉదయం 7 నుండి 11గంటల మధ్య జరుపబడుతుందని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలను భాగస్వాములను చేస్తూ ఓటు ప్రాధాన్యతను వివరించడం వరకు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

బిర్యానీ సెంటర్ నిర్వాహకులపై కేసు నమోదు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని కరీం బిర్యానీ సెంటర్ మరియు యాకూబ్ బిర్యానీ సెంటర్ లను పోలీసులు శనివారం సాయంత్రం తనిఖీలు చేశారు. ఎలక్షన్ కోడ్ కు విరుద్ధం గా మందు బయటనుండి తీసుకు వచ్చిన మందు (ఆల్కహాల్) ను వారి బిర్యానీ సెంటర్ లో త్రాగి, పక్క వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ క్రమంలో కరీం బిర్యానీ సెంటర్, యాకూబ్ బిర్యానీ సెంటర్ యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరభద్ర రావు తెలిపారు.

బీఎస్పీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక

చెన్నారావుపేట : మండల పరిధిలోని శంకరం తండా గ్రామానికి చెందిన కార్యకర్తలు శనివా రం డీఎస్పీ గ్రామ పార్టీ అధ్యక్షుడు జరుపుల లింగం ఆ పార్టీకి రాజీనామా చేసి మండల యూత్ ఇంచార్జ్ కంది కృష్ణచైతన్యరెడ్డి, మండల నాయకుడు భూక్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

రైలు కింద పడి యువకుడు మృతి

నవతెలంగాణ-మట్టెవాడ

ఖర్చులకు తన తల్లి డబ్బులివ్వలేదని బెదిరిస్తూ క్షణికావేశంలో రైలు కింద పడి యువకుడు మరణించిన సంఘటన వరంగల్- కాజీపేట రైల్వే స్టేషన్ ల మధ్య శనివారం జరిగింది. వరంగల్ రైల్వే పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వర్ధన్నపేటకు చెందిన కట్ట రాజకుమార్ (23) ప్రస్తుతం గిర్మాజీపేటలో తన తల్లితో కలిసి నివసిస్తున్నాడు. ఖాళీగా జులై గా తిరుగుతున్న అతను నాలుగు రోజుల క్రితం తన తల్లి వద్ద డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇవ్వని పక్షంలో ఆత్మహత్య చేసుకుంటున్నానని బెదిరించేవాడు. అదేక్రమంలో శుక్రవారం రాత్రి తన తల్లిని ఖర్చులకోసం డబ్బులు అడగగా తల్లి డబ్బులు ఇవ్వకపోవడంతో ఇంటిలో నుండి బయటికి వెళ్లి ఫోన్ ద్వారా రైల్వే పట్టల పై పడి చనిపోతానని బెదిరించి ఫోన్ స్విచాఫ్ చేసుకుని డౌన్ లైన్ కాజీపేట వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య సంతోషిమాత గుడి ఎదురుగా గల రైల్వే ట్రాక్పై గుర్తుతెలియని రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. శవ పంచనామా అనంతరం మతదేహాన్ని తల్లి కట్ట సుజాతకు అప్పగించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

స్వచ్ఛందంగా దివ్యాంగుల ప్రచారం

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అలంఖానిపేటలో నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం దివ్యాంగుల బృందం స్వచ్ఛందంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వరంగల్ జిల్లా దివ్యాంగుల టీం ఆధ్వర్యంలో అలంకానిపేట సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సూరం రాజిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్‌లతో కలిసి గ్రామంలో దివ్యాంగుల సమక్షంలో పెద్ది గెలుపుకై కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలంకానిపేట దివ్యాంగుల అధ్యక్షులు మంగిశెట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-పర్వతగిరి

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివద్ధి సాధ్యపడుతుందని పర్వత గిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర రావు అన్నారు. మండల కేంద్రం లోని దేవిలాల్ తండాలో శనివారం ప్రతి గడప గడపకు వెళ్లి వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ మూడో సారి గెలుపు కోసం లక్ష మెజారిటీ లక్ష్యంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షులు రంగుకుమార్, నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.అలాగే మండలం లోని రోళ్ళ కల్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువు ముందు తండా,నారాయణ పురం లోని గణ్యాతండాలో, అనంతారం,దూప తండా,జమా ల్ పురం,చెరువు కొమ్ము తండాలలో జోరుగా ప్రచారం కొనసాగించారు.

విజ్‌డం స్కూల్‌లో స్వయం పరిపాలన వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రం లోని విజ్‌డం పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈవేడుకలకు పర్వతగిరి లయన్స్ క్లబ్ శాఖ చైర్మన్ చిదురాల వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు, మేనేజ్మెంట్ స్కిల్స్ చాలా ముఖ్యమని, అవి పెరగడానికి పాఠశాలలో స్వయం పరిపాలన కార్యక్రమాలు చేయడం విద్యార్థులకు ఎంతో మేలు కలిగిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యా ర్థులకు పాఠశాల డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు మెమెంటోలు ప్రధానం చేశారు.

ఓటు హక్కు మనందరి బాధ్యత

నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు మనందరి బాధ్యత అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప అన్నారు. మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ కాలనీ అంగన్‌వాడీ సెంటర్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఓటు హక్కువినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు కీలమన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని దేశానికి, దేశ ప్రజలకు సేవ చేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సీహెచ్.స్వరూపిని, శీలం కమల, బి.నిర్మల, గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలు పాల్గొన్నారు.



అరూరి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసి మార్గం బిక్షపతి,మార్కెట్ చైర్మన్ కమ్మగోని స్వామి రాయుడు, పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్‌ఖన్నా, మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామిలు సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులతో కలిసి మండలంలోని, నల్లబెల్లి, చంద్రుతండా, ఇల్లంద, రందన్ తండా, గ్రామాల్లో ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే లక్ష మెజారిటీ దాటి గెలుపొందుతారని చేస్తున్నా సందర్భాలలో గ్రామాల్లో రైతులు, అమాలీలు, మహిళలు, కూలీలు, ప్రజలు, బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో ముత్యాల దేవేంద్ర సంపత్, మలోత్ స్వరూప వెంకన్న, గుగిలోతు లక్ష్మీగోపాల్, ఎంపీటీసీలు గుగులోత్ అనసూయమంగులాల్, రైతు కన్వీనర్ వేమనచారీ, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల సురేష్, గుగులోతు.భాస్కర్, అంబటి.ఎళ్ల స్వామీ, వార్డ్ సభ్యులు ప్రభాకర్, జొగుల రాధ కుమార్,మల్లేపక.శాంత,పార్టీ శ్రేణులు, యూత్ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం బొక్కల గూడెం గ్రామంలో సీనియర్ కార్యకర్త పంజా.కుమారస్వామి (31)గుండె పోటుతో మరణించడంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు కుమార స్వామి భౌతిక దేహానికి వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మార్కెట్ చైర్మన్ కమ్మాగానీ స్వామిరాయుడు,మండల పార్టీ అధ్యక్షుడు కుమార స్వామిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థికసాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల వెంకటనారాయణ, గ్రామ అధ్యక్షుడు మల్లురి సాగర్, జవకి రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గండమాల బాబు, ముఖ్య కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపెల్లి గ్రామంలో.....

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కొండేటి మల్లయ్య మతి చెందాడు.వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా మల్లయ్య భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.బాధిత కుటుంబానికి రూ. 3వేలు , 50 కిలోల బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్‌తో పాటుఉపసర్పంచ్ తాళ్ళపెల్లి రాజేంద్రప్రసాద్, బిసుపాక స్వామి, సైదులు, తూళ్ళ అనిల్, కరుణాకర్,రవి ఆకులపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్ర గెలుపుకు యువత సహకరించాలి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి గెలుపుకు గ్రామ యువత సహకరించాలని సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి కోరారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో శనివారం యూత్ సభ్యులతో సమావేశాన్ని గ్రామ శాఖ అధ్యక్షులు పసుల ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా సర్పంచ్ రాజిరెడ్డి మాట్లాడారు. ఈ సమావేశంలో యూత్ నాయకులు బిల్లా రాజ్ కుమార్, ప్రశాంత్, అఖిల్, రాజేష్, సురేష్, వికాస్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు. శాయంపేట లో ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోరుతూ మాజీ సర్పంచ్ వల్పదాసు చంద్రమౌళి, చేనేత సొసైటీ డైరెక్టర్ దాసరి సమ్మయ్య, నాయకులు వినుకొండ శంకరాచారి, గిద్దమారి సురేష్, చింతల భాస్కర్, సామల నాగరాజు, తరుణ్ గోపి, సాగర్, కరణ్ బాబు, పైడిలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

గ్రామాల్లో ముమ్మరంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

నవంబర్ 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లకు జారీచేసిన ఓటర్ స్లిప్పులను బీఎల్‌వోలు పంపిణీ చేస్తున్నారు. శాయంపేటలో బీఎల్ఓ రత్నమాల శనివారం ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిప్పులను, సీ-విజిల్ యాప్ కర పత్రాలను, ఓటర్ గైడ్ బుక్కులను ఓటర్లకు అందజేశారు. పోలింగ్ రోజున ప్రభుత్వం జారి చేసిన 10 గుర్తింపు కార్డులో ఏదో ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకువెళ్లాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘన, ఎన్నికల వ్యయ ఉల్లంగన జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు కాల్ చేయాలని, ఫిర్యాదు చేసిన 100 నిమిషాల్లో ప్రతిస్పందన ఉంటుందని తెలిపారు. రాజకీయ నాయకులు చేసే ప్రలోభాలకు ఓటర్లు లొంగకుండా నైతికంగా, నిర్భయంగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు : వొడితెల ప్రవీణ్



నవతెలంగాణ-కమలాపూర్

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా మండలంలోని గుండేడు, కొత్తపల్లి, రాములపల్లి, కన్నూరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో దేశం సస్యశ్యామలంగా ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, సీనియర్ నాయకులు తవుటం రవీందర్, బాలసాని రమేష్, దేశిని ఐలయ్య, తిప్పారపు యుగంధర్, వంశీ, జనగాని శివకష్ణ, బిక్షపతి, ఆయా గ్రామాల నాయకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ కప్ మనదే త్రివర్ణ పతాకంతో ఏకశిల విద్యార్థుల ఆకాంక్ష



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెంబర్తి ఏకశిల టెక్నో స్కూల్‌లో శనివారం విద్యార్థులు త్రివర్ణపతాకాలతో ప్రదర్శన నిర్వహించి ఆహుతులను అబ్బురపరిచారు. యవత్ భారతదేశం ఆదివారం జరిగే ప్రపంచ కప్ ఫైనల్ క్రికెట్ పోటీలలో విజయం సాధించాలని ఉత్కంఠతో ఎదురు చూస్తోందని 2023 వరల్డ్ కప్ భారత క్రికెట్ జట్టుదేనంటూ విద్యార్థులు త్రివర్ణపతాకాలతో సంబురం జరుపుకున్నారు. ఆదివారం జరగబోయే ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ పోటీలలో వీరోచితంగా పోరాటం చేసి విజయం సాధించాలని ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి, డైరెక్టర్ గౌరు సువిజా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ స్వర్ణరాజ్, ఉపాధ్యాయులు పవన్, ప్రవీణ్, రవి, మౌనిక, మాధవి, శ్రీలతలు పాల్గొన్నారు.

మట్టెవాడ : ప్రపంచ క్రికెట్ క్రీడా పోటీల్లో భారత క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శనతో ఫైనల్ కు చేరిన సందర్భంగా శనివారం శివనగర్ లోని ఏకశిలా డిజి స్కూల్లో భారత క్రికెట్ క్రీడా జట్టుకు అభినందనలు తెలుపుతూ అంతిమ సంగ్రామంలో విజేతగా నిలవాలని కోరుకుంటూ విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల అధినేత గౌరు తిరుపతి రెడ్డి క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏకశిలా డిజి స్కూల్ ప్రిన్సిపల్ బేతి కొండల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లవ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయిరెడ్డిపల్లెలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నెక్కొండ



మండలంలోని సాయిరెడ్డిపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం ఆ పార్టీకి రాజీనామా చేసి ఎంపిటిసి వినయకుమారి శ్రీనివాస్రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి ఎంపీటీసీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. పార్టీలో బానోతు ధన్సింగ్, బానోతు విజయ్, బానోతు యాకు,జరుపుల సందీప్, భూక్యా సుమన్, బానోత్, మన్సింగ్, బానోత్ బాలాజీ, బానోత్ సంతోష్ బానోత్ నవీన్, బానోత్ ప్రసాద్, బానోత్ రవి, తేజవత్ ప్రశాంత్ తదితరులు పార్టీలో చేరారు. రైతుబంధు సమితి సభ్యులు మేడిద శ్రవణ్, క్లస్టర్ఇంచార్జి యాకయ్య పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

చిన్ననాటి మిత్రుడి మృతితో ఆదరణ కోల్పోయిన కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచి శనివారం ఆర్థిక చేయూతనందించారు.చింతల్ ప్రాంతానికి చెందిన షాహిద్ అనారోగ్యంతో మృతిచెందగా స్నేహితులు కష్ణ ప్రసాద్, మధుసూధన్, నాగరాజు, రంగరాజు రాజు, నితీష్, రాకేష్ గోపాల్ షాహిద్ కుటుం బాన్ని పరామర్శించి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు.

ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-దామెర

హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరాన్ని మండలంలోని లాదెళ్లలో శనివారం నిర్వహించారు. లాదెళ్లలోని ఆరోగ్య కేంద్రంలో వృద్ధులకు వైద్య శిబిరాన్నిశిబిరాన్ని హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ చందర్‌రెడ్డి కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంసీనియర్ సిటిజన్ భారత ప్రభుత్వ సహకారంతో 60 సంవత్సరాలకు పైబడిన పై వద్ధులకు ఇంటి వద్దనే సేవలందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందించడం జరుగుతున్నదని ప్రతినెల గ్రామానికి వచ్చి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి వద్ధులకు బిపి షుగర్ రక్త పరీక్షలు మూత్ర పరీక్షలు ఉచితంగా చేసి మందులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామంలోని వద్ధులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్లు డాక్టర్ జి కిషన్ రావు, డాక్టర్ మదన్మోహన్‌రావు, సిబ్బంది శివకుమార్, గంగాధర్, రమేష్, శ్రీకాంత్, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఫైన్ విద్యాసంస్థల చైర్మన్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హన్మకొండ

ఫైన్ విద్యాసంస్థల అధినేత మూగల కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హన్మకొండ బాలసముద్రంలో గల ఫైన్ కళాశాలలో ప్రిన్సిపాల్ మారబోయిన రాజు గౌడ్ ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈసందర్భంగా ఫైన్ విద్యాసంస్థల అధినేత కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంలో ఫైన్ విద్యాసంస్థలు నిర్విరామంగా కృషి చేస్తున్నాయన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తమవంతు తోడ్పాటు అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఫైన్ విద్యాసంస్థల డైరెక్టర్ రాజేంద్రకుమార్, డైరెక్టర్ మూగుల రమ, ఐటీ కో ఆర్డినేటర్ రమేష్ యాదవ్, కళాశాలల ప్రిన్సిపల్ మారబోయిన రాజు గౌడ్, ప్రశాంత్, రాజేందర్, బుచ్చిరెడ్డి,రాజు, మల్లికార్జున్, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.



అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరంగా కఠిన శిక్షలు: ఎస్పీ గాష్ ఆలం

నవతెలంగాణ- ములుగు

సోషల్ మీడియాలో పత్రికలలో ప్రచార మాధ్యమాలలో తప్పుడు ప్రచారాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గాష్ ఆలం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లా పోలీసులు చెక్ పోస్ట్ ల వద్ద నగదు స్వాధీనం చేసుకున్నట్టు వస్తున్న వార్తలు ఆసత్యమైనదని, ఇలాంటి తప్పుడు వార్తలను వాట్సాప్ గ్రూపులో నందు గాని మరే ఇతర గ్రూపుల నందు గానీ సోషల్ మీడియా నందు గాని ప్రచురిస్తే అట్టి గ్రూపు అడ్మిన్స్ వ్యక్తులపై



చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లా పోలీస్ ద్వారా అధికార పూర్వకంగా వ్యక్తపరిస్తే తప్ప ఎలాంటి వార్తలను ఎవరు ప్రచురించరాదని జిల్లా ఎస్పీ సూచించారు.

గడ్చిరోలి జిల్లాలో మావోయిస్టులో ఘాతకం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జిల్లాలోని దొడ్రాజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దినేష్ ఏషు గాడ్వే అనే వ్యక్తిని మావోయిస్టులు హత్య చేశారు. మతుడు జిల్లాలోని లాహేరి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. తెలంగాణ-చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో రాష్ట్రంలోఎన్నికల సందర్భంగామావోయిస్టులు మహారాష్ట్రలో ముఖ్యంగా తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో జరగడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

బొమ్మపూర్ గ్రామశాఖ యూత్ కాంగ్రెస్ కమిటీ నియామకం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

బొమ్మపూర్ యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ కమిటీని నియమించిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్ ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి వర్యులు, మ్యానిఫెస్టో చైర్మన్, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు ఆదేశాల మేరకు మహాదేవపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకంఅశోక్ శనివారం బొమ్మపూర్ గ్రామశాఖ యూత్ కాంగ్రెస్ కమిటీని నియమించారు. అధ్యక్షులుగా చెలువోజే.సాంబరాజు, ఉపాధ్యక్షులుగా మల్లెల.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా మద్ది.మహేష్, 4:కార్యదర్శులుగా తాడురి.నరేష్, పొట్లపెల్లి క్రాంతి, మడక.సంతోష్ రెడ్డి, 5.కార్యవర్గ సభ్యులుగా బల్నే.రంజిత్ ఆనంతరం కటకం అశోక్‌లు నియామకమయ్యారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-మహాముత్తారం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహముత్తారం ఆధ్వర్యంలో మహముత్తారం మరియు మీనాజీపేట వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ శ్రీనివాస్ తో పాటు సీఈఓ మార్క శ్రీధర్‌లతో ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏఈఓ పుష్పాలత సెంటర్ ఇంచార్జిలు శ్రీనివాస్, లక్మయ్య రైతులు వెంకట్ రెడ్డి, మల్ల రెడ్డి తిరుపతి రాజిరెడ్డి, సాయిలు,కష్ణమూర్తి,హమాలిలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్లు అందజేత

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా ఈనెల 27న నిర్వహించే కార్తీక దీపోత్సవానికి గణపురం మండల కేంద్రానికి చెందిన మాదాసు సునంద, సురేష్ గౌడ్ దంపతులు రూ 10 వేలతో నూనె క్యాన్లను శనివారం ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి నూనెను అందించిన సునంద, సురేష్ గౌడ్ దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.



పోలింగ్ కేంద్రాలలో పెండింగ్ లో ఉన్న మౌళిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం లోని 317 పోలింగ్ కేద్రాలలో ఓటర్ల సౌకర్యార్థం కోసం మరుగు దొడ్లు, త్రాగునీరు, మరియు వికలాంగుల కోసం వీల్ చైర్ ర్యాంపులను ఏర్పాటు చేయాలని, పోలింగ్ రోజు పోలింగ్ అధికారులు , సిబ్బందికి భోజనాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో ని అన్ని పోలింగ్ కేంద్రాల లో విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా చూడాలని అలాగే గ్రామాల వారిగా అధిక పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రదేశాలను గుర్తించి ఆ కేంద్రాల వద్ద ఒక సీనియర్ అధికారి నీ నియమించాలని అన్నారు. ఎక్కువ సంఖ్యలో ఉన్న పోలింగ్ స్టేషన్లలో బ్యారిగేట్స్ ఏర్పాటు చేసి ఓటర్ల కు ఏ పోలింగ్ కు వెళ్లాలో సలహాలు ఇవ్వాలని అధికారులను కోరారు పెండింగులో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టిన మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు.పోలింగ్ రోజు పోలింగ్ అధికారులు , సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా భోజనాలు , టి., టిఫిన్, కనీస మౌలిక వసతులు కల్పించాలని తెలియచేశారు.

విద్యార్థులు 10 జీపీఏ సాధించే విధంగా కృషి చేయాలి: గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీప్రసాద్

నవతెలంగాణ-ములుగు

విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి, ఎక్కువమందికి 10 జీపీఏ సాధించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ ఆఫీసర్ ఎం లక్ష్మీప్రసాద్ జగ్గన్నపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులకు సూచించారు. ములుగు మండలంలోని జగ్గన్నపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ ఆఫీసర్ ఎం లక్ష్మీప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని విద్యార్థినుల సిక్ రూమ్ను, సైన్స్ లాబ్ ను, కంప్యూటర్ రూమ్ ను, డార్మెటరీ గదులను, వంట రూమ్ను, డైనింగ్ రూమ్ను, తరగతి గదులను, పరిసరాలన్నింటినీ తిరిగి చూశారు.పదవ



తరగతి చదివే విద్యార్థినులతో మాట్లాడుతూ అందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎక్కువమందికి 10 జీపీఏ సాధించే విధంగా కషి చేయాలన్నారు. వీరితో పాటు సహాయ గిరిజన అభివద్ధి అధికారి దేశిరామ్ నాయక్ తనిఖీల్లో భాగంగా పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ సిటిడబ్ల్యూ పదవ తరగతి విద్యార్థినుల కోసం పంపించిన టైం టేబుల్ ను కచ్చితంగా పాటించి ప్రత్యేక తరగతులను (100) రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా తీసుకొని, విషయం వారీగా స్లిప్ టెస్ట్ లను పెట్టి ఎప్పటికప్పుడు మార్కులను తెలియజేయాలని, వారి అనుమానాలను నివత్తి చేసి పాఠశాలకు గిరిజన సంక్షేమ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. వారు పాఠశాల రికార్డులన్నింటినీ చూసి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏటిడిఓ దేశిరామ్ నాయక్ తో పాటు ప్రధానోపాధ్యాయులు పి వేణుగోపాల్, ఉపాధ్యాయులతో పాటు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయాలి: ట్రైబల్ వెల్ఫేర్ డీడీ పోచం

నవతెలంగాణ-ఏటూరునాగారంఐటీడీఏ

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారిని సమాజానికి మార్గదర్శకంగా తయారు చేయాలని ఐటిడిఏ ట్రైబల్ వెల్ఫేర్ డిడి పోచం అన్నారు. కన్నయ్ గూడెం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను పోచం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ప్రతి పాఠశాల గది ని పరిశీలించారు. విద్యార్థుల విద్యా విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు విద్యలో పూర్తిస్థాయిలో రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సిలబస్ సకాలంలో పూర్తిచేసి రివిజన్ చేయాలన్నారు .నెలవారీగా యూనిట్ టెస్ట్ నిర్వహిస్తూ విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల అందించే భోజనాన్ని నాణ్యతగా ఉండాలన్నారు. జిసిసి సప్లై చేసే సరుకులను పరిశీలించారు. నాణ్యత గల సరుకులనే స్వీకరించాలనీ ప్రధానోపాధ్యాయుడు కుమారుని ఆదేశించారు. ఎలాంటి లోపాలున్న మాకు సమాచారం అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు వెంకన్న సత్యం శ్రీనివాస్ రామారావు జవహర్ తదితరులు



ఉన్నారు.

గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముఖ్యపాత్ర పోషిస్తారని నేడు తెలిసిందని అన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో విద్యార్థులు స్వయం పరిపాలన గూర్చి తెలుసుకోవడం వ్యవస్థలో స్వయం పరిపాలన ప్రజాస్వామ్యం హక్కులు, అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఇలాంటి విషయాలు అర్థమవుతాయని అన్నారు అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ రాజకుమార్ తోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

ఎస్‌టియుటిఎస్ మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర బాధ్యులు మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కురె ప్రవీణ్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా వేముల రంగారావు, ప్రధాన కార్యదర్శిగా ఆరె రమేష్, ఉపాధ్యక్షురాలుగా మండల శిరీష, కోశాధికారిగా ఎర్ర సురేందర్, సంయుక్త కార్యదర్శిగా గంపల చంద్రమౌళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

చలో ఢిల్లీ కరపత్రాల విడుదల: కేవీపీఎస్

నవతెలంగాణ-కాటారం

డిసెంబర్ 4 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్నది కానీ అట్టడుగు వర్గాలైన దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ వారికి దరి చేరలేదని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం, సంక్షేమంకు అట్టడుగు వర్గాల ప్రజలు దూరం అవుతున్నారని తెలిపారు. నేటి పాలకుల నేతత్వంలో రాజ్యాంగ హక్కుల పైన దాడులు తీవ్రతరం చేస్తున్నారని రాజ్యాంగానికి గుండెకాయ లాంటి ప్రజాస్వామ్యం, సామ్య వాదం అనే పదాలు సమాజం నుండి తొలగించబడుతున్నాయనీ పౌరుల ప్రజాతంత్ర హక్కులపై ఉక్కు పాదం మోపుతున్నారని రిజర్వేషన్లు, సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నారనీ. భారత రాజ్యాంగాన్ని తీసివేయాలని కుట్రలు చేస్తున్నారనీ. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఎత్తివేస్తున్నారనీ. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కూడా ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నారనీ, ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయడం లేదనీ. విస్తారంగా ఉపాధిని కల్పిస్తున్న ప్రైవేట్ రంగంలో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అమలు చేయడం లేదనీ, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం లేదనీ ప్రైవేటు విద్యాసంస్థలు ఆసుపత్రులలో విచ్చలవిడిగా వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు ఫలితంగా పేదలు నాణ్యమైన విద్య వైద్యానికి దూరం అవుతున్నారన్నారు. భూములు అభివృద్ధితో పాటుగా 100 రోజుల పని కల్పన కోసం వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర పన్నుతున్నారని తెలిపారు. దళితులు, గిరిజనులు, ప్రజాస్వామ్యవాదులు, వివిధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్, మండల అధ్యక్షుడు కాసిపేట కుమార్, మహాదేవపూర్ మండల అధ్యక్షుడు రాజన్న, పలిమెల మండల అధ్యక్షుడు పొట్టన్న, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

c m y k